# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 03, నవంబర్ 2025 | 16 పేజీలు






## మైనింగ్ మాటున..

### కులవృత్తులు మటుమాయం

### జలదోపిడితో అటకెక్కిన వ్యవసాయం

### వాల్టా చట్టం ఉల్లంఘన

# వనరుల దోపిడీ

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** అడుగడుగున ఉల్లంఘనలు,ప్రకృతి పర్యావరణ విధ్వంసం... వినాశన కాలే విపరీత బుద్ధి అంటారు..బహుశా ఇదేనేమో.... ఒకనాడు సహజ సిద్ధంగా లభించిన వనరులు గాలి,నీటిని నేడు మార్కెట్ లో కొనుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది..క్వారీ అనుమతులతో మైనింగ్ నిర్వహిస్తున్న వ్యాపారుల పుణ్యమాని ప్రధానంగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల్లో వ్యవసాయం అటకెక్కింది.కులవృత్తులు కానరాకుండా పోయాయి.వ్యాపారుల అత్యాశకు వనరులు మటుమాయమవుతుంటే, జీవవైవిధ్యం దెబ్బతిని పశుపక్ష్యాదులు సైతం మనగడ సాధించలేని పరిస్థితి నెలకొంది.ఒకప్పుడు ముడిసరుకు అయిన భారీ బండరాళ్లను రవాణా చేసిన మైనింగ్ మాఫియా వాటికి అనుబంధంగా కొత్తగా పాలిషింగ్ యూనిట్ లు కూడా నెలకొల్పడంతో నీటి వనరులు సైతం అడుగంటిపోయాయి.ఫలితంగా వ్యవసాయం కూడా చేసేందుకు సరిపడ నీళ్లు లేక భూములను గ్రానైట్ వ్యాపారులకు లీజుకు ఇచ్చుకుని రోజువారీ కూలీలుగా మారిన గ్రానైట్ బాధిత గ్రామాల ప్రజల ఆక్రందనపై వార్త కథనం.....



**క్రషర్లతో మొదలై:**
రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కావడంతో రహదారులు,భవన నిర్మాణాలకు రాయి అవసరమైంది.కంకరతో మొదలయిన అవసరం ఒకనాడు సంపన్న వర్గాల ఇండ్లలో ఫ్లోరింగ్ పాలరాయితో చేయించుకునే దాకా వెళ్ళింది. కంకర చేసే వ్యాపారులకు ఇక్కడి గుట్టల బండ గ్రానైట్ రాయి అని తెలవడంతో మొదలైన అవసరం కోరలు చాచి మాఫియాగా మారింది.కోట్ల విలువ చేసే రాయి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాంతంలో ఉందని అనతికాలంలోనే అభివృద్ధికి చిరునామాగా మారుతుందని




2లో..

నమ్మబలికారు. పెట్టుబడి పెట్టే వ్యాపారులు వచ్చారు.

# దిగుబడి దిగాలు





**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** అన్నదాతల పాలిట తెల్ల బంగారమై పత్తి పంట కాసులు కురిపించింది. మారుతున్న కాలనుగుణంగా పరిస్థితులు మారుతూ వచ్చాయి. వాతా వరణంలో మార్పులు, ఆకాల వర్షాలు రైతులను రానురాను కష్టాల పాలు చేశాయి. పెట్టుబడులు పెరిగి, కూలీల కొరత, ఈ సీజన్ లో యూరియా కొరతతో అమాంతంగా దిగుబడి తగ్గింది. ఈ ఏడాది ప్రారంభం నుంచే అధికవర్షాలకు పత్తిపంట ఎదగకుండా చేయడంతో పత్తి రైతు ప్రారంభం నుంచి దిగాలు చెందుతున్నాడు. ఈ ఖరీఫ్ లో మండలంలో 4 వేల 350 ఎకరాలు, జిల్లా వ్యాప్తంగా 46385 ఎకరాల్లో

- వరుస నష్టాలతో పత్తి రైతు చిత్తు
- దళారుల చేతిలో మోసపోతున్న రైతు
- సాగు విస్తీర్ణం పూర్తిగా తగ్గింది
- తేమ నిబంధనలు ఎత్తి వేయాలంటున్నా రైతులు
- పత్తి రైతులను ఆదుకోవాలని వేడుకోలు



2లో..

# టేకు చెట్టుపై.. గొడ్డలి వేటు

- రాత్రి వేళలో టేకు చెట్లు నరికివేత
- 15 సంవత్సరాల చెట్లు నరికివేత
- వందల సంఖ్యలో టేకు చెట్లు నరికివేత
- రాత్రి వేళలో టేకు దుండలు తరలింపు
- చుట్టుపక్కల కట్ట మిషనులలో విక్రయాలు
- ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణ కరువైన వైనం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త**
పచ్చదనాన్ని పంచే అడవులు కొందరి అక్రమార్కుల గొడ్డలి వేటుకు నేలకొరుగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం తో గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళల్లో కొన్ని వందల సంఖ్యలో టేకు చెట్లను దుంగలుగా నరికి అక్రమ రవాణా చేస్తూ లక్షల అర్థిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.దీనిని అడ్డుకోవాల్సిన అటవీ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయిజిల్లాలోని కల్లెడ శివారు ప్రాంతంలో కొన్ని రోజుల క్రితం కనుకుల బోర్ ,గేరెల్ అటవీ ప్రాంతంలో పదిహేను సంవత్సరాలుగా పెరుగుతున్న టేకు చెట్లు



2లో..

## మైనింగ్ మాటున వనరుల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి..)

భూమి కొనుగోళ్లు చేయడం, లెక్కకు మించిన వ్యక్తులతో దరఖాస్తులు చేయించడంతో మొదలుకొని గ్రానైట్ గుట్టలు ఉన్న గ్రామాలను తమ అధీనంలోకి తీసుకున్నారు. ఉద్యోగ ఉపాధి అవసరాలు తీరుతాయని ఆశపడిన గ్రామస్థులకు తమను నిరాశ్రయులని చేసి తరిమేస్తారని ఊహించలేకపోయారు. స్థానికుల కంటే స్థానికేతరులకే ఉపాధి ఎక్కువగా లభిస్తుంది.

**విదేశాలకు విస్తరణ:**

కంకరతో మొదలై క్వారీలుగా మారిన గ్రానైట్ వ్యాపారం విదేశాలకు రవాణ చేసే స్థాయికి విస్తరించింది. ముడిసరుకు రవాణా చేస్తూ గ్రామాల వనరులను కొల్లగొట్టి కోట్లకు పడగలెత్తారు. పర్యావరణం, జీవవైవిధ్యం నాశనం చేసిన మాఫియా రాయి, భూములు వారి చేతుల్లోకి వచ్చిన తర్వాత ఊళ్లను ఖాళీ చేయించాలని వ్యూహం రచించినట్లు ఆరోపణలు లేకపోలేదు. ఫలితంగా ముడిసరుకు రవాణాకే పరిమితమైన మాఫియా ఇక్కడే పాలిషింగ్ యూనిట్లు నెలకొల్పారు. భూమిలో ఉన్న నీటి నిల్వలు కూడా లేకుండా చేస్తే రైతులు వెళ్లిపోతారు. భూములన్నీ వారి చేతుల్లోకి వస్తె వనరులు అయిపోయిన తర్వాత తిరిగి భూమితో వ్యాపారం చేయవచ్చనేది గ్రానైట్ మాఫియా ముందస్తు పథకం అనే విమర్శలు ఉన్నాయి. ఇది ఎవరికి అనుమానం రాకుండా అభివృద్ధి పేరిట రోడ్లు, భవనాలు నిర్మించి పథకం ప్రకారం దోపిడి సాగించారు.

**వాల్టా ఉల్లంఘనతో జలదోపిడి:**

పాలిషింగ్ యూనిట్లు పెట్టీ గ్రానైట్ ను ఇక్కడే సిద్ధం చేసి అందరికీ అందుబాటులో ఉంచుతామని చెప్పి జలదోపిడికి తెరలేపారు. ఒక్క



బండ రాయిని గ్రానైట్ గా మార్చేందుకు కనీసం ఎకరం పొలానికి కావలసిన నీరు అవసరం పడుతుందని సమాచారం. ఇందుకోసం రైతుల బావులను వ్యాపారులు లీజుకు తీసుకున్నారు. తర్వాత బోర్ బావులు తవ్వారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవాల్టా చట్టం2002 ను రూపొందించారు. ఈ చట్టం ముఖ్యంగా నీరు, భూమి, వృక్షాల సంరక్షణకు రూపొందించబడింది. వాటర్ ల్యాండ్ ట్రీస్ ఆక్ట్ (వాల్టా)గా రూపొందించిన చట్టాన్ని పట్టించుకోవడం లేదు. ఈ చట్టం బోరు బావులకు సంబంధించిన అనేక నిబంధనలను తయారు చేసింది. ఎవరైనా సరే బోరు బావి తవ్వుకోవాలంటే ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. సర్వే నంబరు ఆధారంగా రెవెన్యూ సిబ్బంది బోరు వేసే ప్రాంతాన్ని పరిశీలిస్తారు. అనంతరం ఆ అప్లికేషన్‌ను భూగర్భ జలవనరుల శాఖకు పంపుతారు. అక్కడి టెక్నికల్ అధికారి సర్వే చేసి ఆ ప్రాంతంలో నీరు పడుతుందని ధృవీకరిస్తే అప్పుడు బోరు వేసుకోవడానికి అనుమతినిస్తారు. ఒక వేళ బావిలో నీరు పడకపోతే ఆ బావిని పూర్తిగా పూడ్చివేయాలి. ఇంత పకడ్బందీగా వాల్టా చట్టం రూపొందించినప్పటికీ అమలుకు నోచుకోకపోవడం గమనార్హం.. ఇంట్లో వేసుకునే బోర్లకు సైతం అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. నిబంధనలు అతిక్రమించి లెక్కకు మించి బోర్ బావులను తవ్వి భూగర్భ జలాలను కూడా దోచుకోవడం మొదలుపెట్టారు. మానేరు ఒడ్డున ఉన్న గ్రానైట్ గ్రామాలు నేడు సుమారు 1000 ఫీట్లు భూగర్భంలోకి తవ్వితే తప్ప నీళ్ల రాని పరిస్థితి ఏర్పడింది. అడుగంటిపోయి భూగర్భ జలాలకు గ్రానైట్ విధ్వంసమే కారణమైనప్పటికీ అడిగే నాథుడు లేకుండా పోయాడు. నీటిని అవసరాలకు మించి వాడుతుండడం... అనుమతి లేకుండా ఇష్టారీతిన బోర్ల తవ్వకాలు జరపడం వంటివి భవిష్యత్తు ప్రమాదాన్ని సూచిస్తున్నప్పటికీ నిరక్ష్యోల్ల మాత్రం వీడటం లేదు.. చట్టం కాగితాలకే పరిమితమై పోతోందని, వాల్టా అథారిటీలు నామమాత్రంగా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి...

గ్రానైట్ వ్యాపారం పేరిట తీసుకున్న భూములు, వనరుల దోపిడీ పూర్తయిన తర్వాత కూడా డబ్బుగా మార్చుకునేందుకు ముందు ప్రణాళికలు సిద్ధం చేసుకున్న మైనింగ్ మాఫియాకు అడ్డుకట్ట పడేదెప్పటికీ అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పే వ్యవస్థ లేకుండా పోయింది.

## దిగుబడి.. దిగాలు..!

(మొదటి పేజీ తరువాయి..)

పత్తి సాగు చేశారు. వరి పంట తర్వాత పత్తి పంట పై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత ఏడాది కంటే పత్తి సాగు పై రైతులు అనాసక్తి చూపారు. ఎందుకంటే మల్కాపేట ప్రాజెక్టు అందుబాటులో కి రావడం, కాల్వల ద్వారా నీటి విడుదల చేయడంతో రైతులు వరి పంట సాగుకు మొగ్గు చూపారు. పత్తి పంట సాగు విస్తీర్ణం తగ్గి, దిగుబడులు తగ్గడంతో పత్తి రైతులకు గడ్డుకాలం ఏర్పడింది. వచ్చిన పంట అమ్ముకునేందుకు రైతులు తంటాలు పడే పరిస్థితి దాపురించింది. ఇప్పటికే పల్లెల్లో దళారులు పాగా వేసి, ఉన్న పత్తి ని కాస్త ఉడుచుకుపోయారు. మిగిలిన పత్తిని అమ్ముకునేందుకు ప్రభుత్వం కాపాసు యాప్ ను తీసుక వచ్చింది. ఆ యాప్ తోనే సిసిఐ కేంద్రాల్లోనే అమ్ముకునేందుకు వీలు కల్పించింది. దీనితో ఆండ్రాయి ఫోనులు ఉన్న రైతులు మాత్రమే యాప్ లో లాగిన్ అయ్యే అవకాశలు ఉన్నాయి. మిగితా రైతులకు పత్తిని అమ్ముకునేందుకు తిప్పలు తప్పేటట్టు లేదు. సోమవారం సిసిఐ జిల్లాలో వేములవాడ మండలం నాంపల్లి, సంకపల్లి, కోనరావుపేట సుద్దాల గ్రామాల్లో ప్రారంభం కానున్నాయి. కానీ కేంద్రాలకు పత్తిని తీసుకొనిపోతే 8 తేమ శాతం ఉన్న వాటికి మాత్రమే మద్దతు ధర రూ. 8110లు, 9 తేమ శాతం ఉంటే రూ. 8028లు, 10 తేమ శాతం ఉంటే రూ. 7,947.80 లు, 11 తేమ శాతం ఉంటే రూ. 7,866.70లు, 12తేమ శాతం ఉన్న పత్తి కి రూ. 7,785.60లు చెల్లిస్తామని ప్రకటించింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కాసిన కాయలు పచ్చిగానే ఉండగా, బొగడగా ఉన్నచోట పత్తిచెట్టు ఆశించినంత కాతరాలేదు. పంటను బతికించే ప్రయత్నంలో సస్యరక్షణ చర్యలు చేపట్టినా వాతావరణం అందుకు సహకరించకపోవడంతో పత్తి ఎర్రబారి పరిస్థితి దారుణంగా మారింది. వారం రోజులుగా ఎండలు కాస్త పెరగడంతో లోతట్టు భూముల్లో ఒకసారికే కాతకాసి తెల్లగా మెరిసి కనిపిస్తోంది. పత్తి చేనులో ఒకసారికే కాత కాయగా మరో చేసులో అధిక వర్షాలకి పత్తి పంట కనిపించకుండా పోయింది. ఇప్పటికైనా నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆడుకోవాలని కోరుతున్నారు.

## టేకు చెట్టుపై గొడ్డలి వేటు

(మొదటి పేజీ తరువాయి..)

విస్తారంగా ఉండడంతో కొందరు అక్రమార్కులు తమ పట్టా భూముల్లోనే టేకు చెట్లు పెరిగాయి అంటూ వాటిని అక్రమంగా నరుకుతూ సొమ్ము చేసుకుంటున్నారు . ఈ ప్రాంతంలో దాదాపుగా వందకు పైగా టేకు దుంగలను గుట్రాజ్ పల్లి మీదుగా తరలించినట్టు సమాచారం ఈ అక్రమ రవాణా క్రింది స్థాయి సిబ్బందికి తెలియకుండా జరుగుతుందా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. దీంతో కొందరు అక్రమార్కులు టేకు కలపను ఆదాయ వనరుగా మార్చుకుంటూ అడవిలో నిత్యం ఏదో ఓ చోట టేకు చెట్ల నరికి వేస్తూ అటవీ ప్రాంతాన్ని ఎడారిగా మారుస్తున్నారు .అడవులు, అటవీ భూముల సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఉన్నతాధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం యదేచ్ఛగా లక్షలు విలువచేసే టేకు చెట్లు నరికి వేస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్న కొంత మంది కింది స్థాయి సిబ్బంది మాత్రం తుతూ మంత్రంగా తనిఖీలు చేసి వదిలేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా కొన్ని ప్రాంతాలలో పట్టా భూమి అంటూ అటవీశాఖ అధికారుల నుండి కొంత పర్మిషన్ తీసుకొని వందల సంఖ్యలో అటవీ భూములలో టేకు చెట్లు నరుకుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాలలో భూములు కబ్జా చేసుకుని ఆ కబ్జా భూములలో టేకు చెట్లు ఉన్నాయంటూ తెలుపుతూ రాత్రి వేళలో టేకు చెట్ల నరుకుతూ అదే రాత్రి వేళ తరలిస్తూ చుట్టుపక్కల ఉన్న కట్ట మిషన్లో విక్రయిస్తూ లక్షలు గడుస్తున్నట్లు ఆ ప్రాంత రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి టేకు కలప కొట్టడానికి పర్మిషన్ తీసుకుంటే ఆ ప్రాంతంలో ఎంత టేకు కల్ప కొడుతున్నారు పూర్తిస్థాయిలో పరిశీలించడమే కాకుండా కొన్ని ప్రాంతాలలో అటవీ భూమి రెవెన్యూ ,భూములలో టేకు చెట్లు కొడుతుండగా సంబంధిత అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని చుట్టుపక్కల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా జిల్లాలోని జగిత్యాల మండలం కల్లెడ ప్రాంతం అలాగే ధర్మపురి మండలం నేరేళ్ల ,సారంగాపూర్ మండలం బీర్పూర్ , కోడిమ్యాల తదితర అటవీ ప్రాంతాలలో అక్రమంగా రాత్రి సమయంలో టేకు చెట్లు కొట్టి చుట్టుపక్కల ప్రాంతాలలో కట్టే మిషన్లలో విక్రయాలు చేస్తున్న ఆ ప్రాంతాల రైతులు ఆరోపిస్తున్నారు. సంబంధిత వ్యక్తుల పై చర్యలు తీసుకొని , మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని పర్యావరణం పరిరక్షించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు



# వానొస్తే చాలు.. ఇక్కడ వాగులన్నీ భయపెడుతున్నాయ్..

**పాపకొల్లు టూ ఎలకలొడ్డు రోడ్ అత్యంత ప్రమాదకరం ..**

**ఒక్కోసారి పెద్దవాగు, గండిరేవుల వరద ఉగ్రరూపం..**

**మారుమూల పల్లె ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 2:**

పూర్వం నుంచి కాలానుగుణంగా వాతావరణ పరిస్థితులు మారుతుంటాయి.. కానీ కొన్నేళ్లుగా కాలాలు కూడా తమ వాస్తవ స్వరూపాలను ఎప్పటికప్పుడు మార్చుకుంటున్నాయి.. ఎప్పుడు వానొస్తదో, ఎండొస్తదో, చలి వస్తదో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. అప్పట్లో వానాకాలంలో గట్టి వాన వస్తేనే వాగులు, వంకల్లో వరద పొంగి పొర్లేది.. గత రెండేళ్ల కాలంగా ఎప్పుడు పడితే అప్పుడే భారీ వర్షం కురుస్తోంది. గతంలో వర్షాకాలంలో ఏడాదికి ఒకటి రెండు సార్లు మాత్రమే పెద్దవాగు, తుమ్మల వాగులకు గట్టిగా వరద వచ్చేది. ఇప్పుడు ఏడాదికి నాలుగైదు సార్లు భారీ వర్షాల కారణంగా వాగులకు వరద ఉగ్రరూపం దాలుస్తోంది. వాగుల పరివాహక ప్రాంతమంతా జలమయం అవుతుంది. దీని కారణంగా మండల పరిధిలోని పాపకొల్లు నుంచి అన్నారుపాడు, గుండ్లరేవు, రాంపురం, ఎలకలొడ్డు వరకు రోడ్డు దాదాపు పది కిలోమీటర్ల మేర అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు మార్గం మధ్యలో ఉన్న పెద్దవాగు, ఎలకలొడ్డు సమీపంలో ఉన్న గండిరేవు వాగుల వరద ఉగ్రరూపం దాల్చుతుండడంతో మారుమూల పల్లె ప్రజల రాకపోకలకు తీవ్ర సౌకర్యం ఏర్పడుతుంది. గుండ్లరేవు వద్ద పెద్దవాగుపై పాతికేళ్లనాడు నిర్మించిన వంతెన శిథిలదశకు చేరుకుంది. పెదవాగు వరద ఉధృతి కారణంగా ఒక్కోసారి వంతెన కొట్టుకు పోతుందేమోనని ఆ ప్రాంత ప్రజలు భయపడుతున్నారు. రాంపురం, ఎలకలొడ్డు గ్రామాలకు చెందిన రైతుల వ్యవసాయ భూములన్నీ పోలారం చెరువు ప్రాంతంలోనే ఉన్నాయి. రైతులు అందరూ వ్యవసాయ పనులకు వెళ్లాలంటే కచ్చితంగా గండిరేవు వాగును దాటి వెళ్లాల్సి వస్తుంది. చిన్నపాటి వర్షం కురిసినా గుట్టలపై నుంచి వరద పెద్ద శబ్దం చేసుకుంటూ వేగంగా దిగువకు పరవళ్ళు తొక్కుతూ ఉం టుంది. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు, రైతు కు టుంబాలు, కూలీలు పొలాల్లో ఉన్న సమయంలో భారీ వర్షం కురిస్తే గండిరేవు వాగును దాటలేక, ఇళ్లకు చేరు కోలేక పొలాల్లోనే రాత్రంతా ఉంటూ వాళ్లు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఇటీవల కొద్ది రోజుల క్రితం ఉరు ములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అదే సమయంలో పొలంలో ఉన్న రైతులు, కుటుంబ సభ్యులు పిడుగుపాటుకు గురై పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డారు. అప్పుడు పిడుగుపాటుకు గురై ప్రణా పాయ స్థితిలో ఉన్నారనే విషయం తెలుసుకున్న గ్రామ స్తులు గండిరేవు వాగును దాటించడానికి నానా కష్టాలు పడ్డారు. అంతకుముందు రెండేళ్ల క్రితం గండిరేవు వాగుకు వరద పోటెత్తడంతో రాత్రి సమయంలో దాదా పు 200 జీవాలు, కాపరులు అటవీ ప్రాంతంలో ఇబ్బం దులు పడ్డారు. విషయం తెలుసు కున్న అప్పట్లో పని చేస్తున్న ఎస్ఐ రాణా ప్రతాప్ తన సిబ్బందితో కలిసి రాత్రి సమయంలో వాగు వద్దకు చేరుకొని జీవాల తోపాటు కాపర్లను వాగు దాటించి కాపాడారు. ఈ ఏడాది వాగు వరద కారణంగా గండిరేవు వాగుపై నిర్మిం చిన లో లెవెల్ వంతెన పూర్తిగా ధ్వంసం అయింది. అన్నారుపాడు, గుండ్లరేవు గ్రామాల వద్ద పెద్దవాగు ఎలకలొడ్డు సమీపంలోని గండిరేవు వాగుపై వంతెన నిర్మాణాలతో పాటు అస్తవ్యస్తంగా తయారైన తారు రోడ్డుకు కూడా తక్షణమే మరమ్మత్తులు జరిపించేందుకు జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పల్లె ప్రజలు కోరుతున్నారు

# బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలి

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని మహాత్మాజోతిబాపూలే నేషనల్ అవార్డు గ్రహీత, సామాజిక వేత్త, బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ముంజాల రాజేందర్‌గౌడ్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గం బహుజన రాజ్యాధికార సమితి గౌరవ అధ్యక్షులు రామగిరి యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కొండా శ్రీశైలం సహకారం తో నర్సంపేట డీఎస్పీ ఇంచార్జ్ శివ భాగస్వామ్యంతో జరిగిన కార్యక్రమంలో 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి పెద్దలు జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, డాక్టర్ విశారదన్, మహారాజ్ రిటైర్డ్ ఐఏఎస్‌టి చిరంజీవిలు బాలరాజ్‌గౌడ్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర మంతట, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్నటువంటి ప్రతి మండల ఎమ్మార్వోకి రేపు 03 .11.2025 రోజున తమ తమ మండల పరిధిలోని రాజకీయాలకు అతీతంగా ఉండి బిసి సోయి కలిగిన బీసీ నాయకులు, ఇంటలెక్చువల్ నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు మేధావులు మహిళలు విద్యార్థులు సబ్బండ బహుజనులు అందరూ కలిసి ఎమ్మార్వో కార్యాలయాలకు వెళ్లి 42 శాతం బీసీ రిజర్వేషన్లు విద్య ఉద్యోగ రంగాలలోనూ, స్థానిక సంస్థల లోను తప్పక ఇవ్వాలి అనే ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా తర్వాత రోజు ఆయన 4 వ, తారీఖున ప్రతి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్‌ని కలిసి ఒక విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వాలని, భావజాల వ్యాప్తిని చేస్తూ 42శాతం బిసి రిజర్వేషన్ల అమలును తప్పకుండా శీతాకాల పార్లమెంటు సమావేశములలో పెట్టి తీర్మానించి చట్ట సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి ఆమోదింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయా కార్యాలయాల వద్ద హాజరై ఈ కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం బీసీ ఫ్రంట్ అధ్యక్షులు అబోతు రాజు, గౌడ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు పంజాల రాజు, గౌడ్,రామగిరి రవి, బాలిని శుభాష్, కొండోజు చరణ్, మొగిలి చర్ల రాజు రమేష్, చరణ్ ,పద్మ, రజిత, నాయకులు పాల్గొన్నారు.

## దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన నెక్కొండ మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ హంస వరలక్ష్మి-నరేందర్ దంపతుల కుమారుడు పవన్‌కళ్యాణ్-హారిక వివాహ రిసెప్షన్ వేడుకలు జరిగాయి. ఇందులో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, మార్కెట్ ఛైర్మన్లు హరీష్‌రెడ్డి, పాలాయి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దెన రమేష్, బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు బయలుదేరిన బీసీ జెఏసి శ్రేణులు

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



హైదరాబాద్ జూబ్లీహిల్స్ కళింగ భవన్ లో జరిగే బీసీ జెఏసి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి నర్సంపేట నియోజకవర్గాల నుండి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బయల్దేరారు. వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా కార్యదర్శులు మారబోయిన రాములు యాదవ్, గాదగోని బిక్షపతి గౌడ్ లు, దుగ్గొండి మండల జెఏసి చైర్మన్ బండారి ప్రకాష్ ముదిరాజ్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, కందాల వెంకటేశ్వర్లు, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక, చెన్నూరి స్వామి ముదిరాజ్, కొక్కు అశోక్ ముదిరాజ్, మోకిడే శ్రీకాంత్ లతో పాటు బీసీ జెఏసి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు 2 కార్లు, ఒక బస్సులో 42 మంది బయలుదేరి తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కట్టయ్య పల్లిలో ప్రధానదారికి ప్రక్కనే ఓ వేప చెట్టుకు విద్యుత్ తీగలకు ప్రమాదభరితంగా మారిన సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా చెట్టు విద్యుత్ తీగలకు ఆనుకొని ఉంది. వర్షం వచ్చినప్పుడు విద్యుత్ తీగలకు చెట్టు ఆనుకొని ఉండటంతో వర్షం కురిసిన సమయంలో కాలని దారిపై రావాలంటే కాలనీ వాసులు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఈ క్షణాన విద్యుత్ తీగలు తెటి క్రింద పడుతాయో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు విద్యుత్ తీగల పరిస్థితి లైన్‌మెన్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని కలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నాతాధికారులు చొరవ తీసుకొని ప్రమాదబరితంగా మారిన వేపచెట్టును తొలగించాలని పలువురు కాలనీవాసులు కోరుతున్నారు.

## త్రైత సిద్దాంత ప్రభోదసేవసమితి ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గురిజాల గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమికి ప్రత్యేకంగా దీపాలు వెలిగించడం అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. సోమవారం అనేది ఆత్మ జ్ఞానంకు గుర్తు అని, మంగళవారం మోక్షంకు గుర్తు అని తెలుసుకోవడం మంచిదన్నారు. దీపం వివరణ, ప్రమిద మనిషి శరీరం మట్టితో సమానం అని మట్టి ప్రమిదలను వాడే వారని రెండు వత్తులు జీవాత్మ ఆత్మల కలయికకు గుర్తు వత్తులు వెలిగించే నిప్పు, గురువు ఇచ్చే జ్ఞానాగ్నికి గుర్తు నూనె మనిషి జీవితంకు జన్మ కు కారణమైన కర్మను ఇక్కడ నూనెగా భావించాలన్నారు. త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు సభ్యులు కృష్ణవేణి, కృష్ణవేణి, విజయ లలిత, సుమలత ,సుష్మ, హేమలత, ధన్వికా రవి, పాపక్క, సారమ్మ ,నయన్ దొర, వంశీ, వీరస్వామి, నవ్య శ్రీ, హర్ష, ఆర్యవర్ధన్, రాజలింగం, సంతోష, సుధాకర్, హారిక, భావనలు పాల్గొన్నారు.

## సంఘాల ఆర్థిక పరిపృష్టికోసమే పనిచేస్తున్నాం

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త

మెప్మా పథకంలో ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక పరిపృష్టే ధ్యేయంగా పనిచేస్తున్నామని పలువురు ఆర్‌పిలు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఆర్పీలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. 1996 నుంచి స్వయం సహాయక సంఘాలలో ఎలాంటి వేతనం లేకున్నా తక్కువ పారితోషికంతో పనిచేస్తున్నామని 2018లో నెలకు రూ.4వేల పారితోషికం ఇచ్చేదని ప్రస్తుతం రూ.6వేలు పారితోషికం వస్తుందన్నారు. శాంతి పట్టణ సమాఖ్యలో ఉన్న ఆర్సిలము సంఘాలకు బ్యాంకు లోన్స్ ఇప్పించిన సమయంలో మా శ్రమను గుర్తించి ఎంతో కొంత ఖర్చులు ఇస్తున్నామే తప్పా మేము సంఘాల వద్ద ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకోవడం లేదన్నారు. సంఘాల పనితో పాటు, మున్సిపాలిటిలో సర్వేలో, ఇతర పథకాల అమలుకు సైతం కృషి చేస్తున్నామే తప్పా మేము ఎలాంటి అవినీతికి పాల్పడడం లేదన్నారు. ఈ సమావేశంలో ఆర్‌పిలు ఉమ, రమ, జ్యోతి, సరిత, సునిత, మౌనికలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకటరెడ్డి

చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త




పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన మొగిళి వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో వెంకటరెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా వెంకటరెడ్డి చెన్నారావుపేట సిద్దార్థ గురుకులంలో విద్యాభ్యాసం పూర్తి చేసి విద్యార్థి సంఘ నాయకుడిగా అంచెలంచెలుగా జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగాడు. తొలుత డివిజన్ బాధ్యుడిగా ఆపై జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై రాష్ట్ర బాధ్యతలు రెండోసారి చేపట్టారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటరెడ్డిని తొటి విద్యార్థి సంఘ నాయకులు అభినందించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, నవంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బొనగాని శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి భార్య రమ కుమారులు బొనగాని కిట్టు, బొనగాని సిద్దు, తండ్రి బొనగాని ఆగయ్య ఆల్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నర్సంపేట మార్కెట్ కమటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, దంజ్యానాయక్, రొట్టె రమేష్, సొడారపు బాలయ్య, కొలిపాక భాస్కర్, దండు శ్రీనివాస్, కొత్తపెల్లి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పైనే అంగడి.. పొంచి ఉన్న ప్రమాదం

**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కనే ప్రతి సోమవారం అంగడి (సంత) నిర్వహణ జరుగుతోంది. కూరగాయలు, పండ్లు, బట్టలు, గృహావసర వస్తువుల విక్రయాలు ఒకే చోట సాగుతుండటంతో ఇక్కడకు దూరప్రాంతాల నుండి కూడా ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. అంగడి రోడ్డుపైనే సాగడం వల్ల వాహన రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఫలితంగా ఈ ప్రాంతం ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారుతోంది. గత రెండు వారాల్లోనే హైవేపై పలువురు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఒక వారం క్రితం సమీపంలోని బ్యాంకు వద్ద ఉన్న కాల్వర్ట్‌లో అదుపుతప్పిన కారు కాలువలో పడిపోయింది. ఐదు రోజుల క్రితం బైక్ ప్రమాదం కూడా జరిగింది. కోరుట్ల-గుమ్లాపూర్ హైవేపై రెండు వేర్వేరు ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవించింది. అంగడి ప్రాంతం హైవేకు అతి సమీపంలో ఉండటంతో, వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండే సమయాల్లో పరిస్థితి



మరింత ప్రమాదకరంగా మారుతుంది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు అంగడి వద్ద రోడ్డు దాటే సందర్భాల్లో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బస్టాండ్ వాడకంలో లేకపోవడం వల్ల ప్రస్తుతం అక్కడే అంగడి నిర్వహిస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు. ఇంత రద్దీగా ఉండే ప్రాంతంలో రోడ్డు పైనే అంగడి కొనసాగడం భద్రతపరంగా సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని అంగడి నిర్వహణ కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలని, భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నేలకొరిగిన వరి పంటను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నేలకొరిగిన వరి పంటను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు ఈరోజు పరిశీలించారు కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పర్యటించి నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలోని ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చక్కెర కర్మాగారం ఏర్పాటు చేయడం జరిగిందని, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నడుస్తున్న చక్కెర కర్మాగారండి మూసివేసిందన్నారు. దానివల్ల రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో వరి పంటనే పండిస్తున్నారని, చక్కెర కర్మాగారం మూసి వేయకుండా ఉంటే ఈరోజు రైతులకు ఈ అకాల తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం వాటిల్లేదు కాదని, పంట మార్పిడి ద్వారా చెరుకు నాటి రైతులు అత్యధిక లాభం పొందే వా ర ని అన్నారు స్థానిక ఎమ్మెల్యే ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చు రన్నారన్నారు. అధికారంలో ఉన్న సమయంలో రైతులను దుర్భాషలాడారని అన్నారు. రైతులపై కేసులు పెట్టించిన ఘనత కల్వకుంట్ల కుటుంబాదని జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుంద,ని తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అన్నారు. పర్యటనలో కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, యతి రాజం నరసయ్య, కాంగ్రెస్ నాయకులు అంత దపు లు నరసయ్య, కొత్తపెల్లి రాజారెడ్డి, రైతులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

### ఆలయంలో కొనసాగిన పూజలు



**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ సాయిరామ ఆలయంలో ఆలయ ఉపాలయాలుగా నిర్మించే శ్రీ దత్తాత్రేయ స్వామి, లలితాంబిక, శ్రీ సత్య నారాయణ స్వామి ఆలయాల నిర్మాణాలకు సోమవారం తెల్లవారుజామున భూమి పూజ జరగనుంది. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో శుద్ధి కోసం గణపతి పూజ, పుణ్యాహవాచనము, ఉదకశాంతి, నవగ్రహ, వాస్తు,



బ్రహ్మ కలశ స్థాపన.. ఆవాహిత మంటప హోమం, అఘోర మంత్ర హోమం, స్థాపిత యంత్రాలకు అభిషేకం, పూర్ణాహుతి చేపట్టినట్లు అర్చకులు శివపురం వినయ్ శర్మ, రమేష్ శర్మలు తెలిపారు. సోమవారం ఉదయం 3.24నిమిషములకు శంకుస్థాపన సుముహూర్తం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ బాలె నర్సయ్య, డైరెక్టర్లు గడ్డం కిరణ్, నిమ్మల శ్రీనివాస్, నేమూరి భూమయ్య, రాచకొండ దేవరాజం, పెంట అరవింద్, కోటగిరి నాగభూషణం, అల్లె సదాశివ్, చిలువేరి విద్యాసాగర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన సమస్యలపై నిరంతరం పోరాటం

**చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త :** యువజన సమస్యలపై డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తోందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విప్లవ వీరుడు భగత్‌సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామశాఖ గౌరవాధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీను జెండాను ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మల్లం మహేష్ మాట్లాడుతూ యువజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ,దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన యువజన సంఘం డీవైఎఫ్ఐ అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను మోసం చేస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యువతకు మార్గదర్శకంగా, ఉద్యమాల సారథిగా డీవైఎఫ్ఐ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. 1980 నవంబర్ 1 నుండి 3 వరకు పంజాబ్‌లోని లూధియానాలో డివైఎఫ్ఐ ఆవిర్భవించిందని, దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణాలు అర్పించిన అనేక మంది నాయకుల త్యాగాలతోనే ఈ సంస్థ దేశవ్యాప్తంగా బలంగా ఎదిగిందని గుర్తుచేశారు. మా దేహం ముక్కలైనా దేశం ముక్కలు కానివ్వం అనే ధృడనిశ్చయంతో దేశభక్తిని నింపిన యువతతో డీవైఎఫ్ఐ ముందుకు సాగుతోంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కూనూరు గణేష్, గోలి సాయికిరణ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అదూరి ప్రణీత్, మెరుగుమల శ్రీకాంత్, అదూరి కిరణ్, బొంగు నరేందర్, సైదులు, నాని, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

# ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**





కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జరిగిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. ఆలయ ఆవరణలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కోరుట్ల ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి, చిట్టిబాబు, డబ్బా రాజేష్, ఆలయ ఈవో, కమిటీ నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో మర్చిపోయిన చరవాణిని ప్రయాణికుడికి అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది



**చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త :** నల్గొండ నుంచి భువనగిరి వెళ్తున్న ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు మర్చిపోయిన చరవాణిని ఆర్టీసీ సిబ్బంది సురక్షితంగా తిరిగి అందజేశారు. వివరాల్లోకి వెళ్తే నల్గొండ నుండి భువనగిరి వెళ్తున్న బస్సులో ఓ ప్రయాణికుడు నార్కట్‌పల్లి వరకు టికెట్ తీసుకుని ప్రయాణించాడు. నార్కట్‌పల్లికి రాగానే డిపో వద్ద బస్సు దిగాడు. కొద్దిసేపటికి తన చరవాణి లేక పోవడంతో బస్సులో మరిచి పోయినట్లు గుర్తించాడు. వెంటనే నార్కట్‌పల్లి డిపో కంట్రోలర్ రవీందర్‌కు విషయం తెలియజేశాడు. ఆయన చిట్యాల ఆర్టీసీ కార్గో నిర్వాహకుడు పొలిమేర దశరథకు సమాచారం అందించారు. బస్సు చిట్యాలకు చేరుకున్న వెంటనే కండక్టర్ బస్సును పరిశీలించగా చరవాణి సీటు క్రింద లభించింది. ఆచరవాణిని కార్గో నిర్వాహకుడు దశరథ ప్రయాణికుడికి సురక్షితంగా అందజేశారు. ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ, సేవాభావానికి ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేశాడు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నెక్కొండ, నవంబర్ 2, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలో స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఐకేపీ భాగ్యలక్ష్మి మ్ర మహిళా సంగం వారి ఆధ్వర్యంలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేటఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారదలు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా జడ్పీ సీఈఓ, నర్సంపేట ఆర్డీవో, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, లావుద్య తిరుమల్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, గరికపాటి హన్మంత్‌రావు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జీపీ బండి శివ, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, దుదిమెట్ల కొముర య్య, బొమ్మెరాబోయిన రమేష్, కున్సత్ నైజాం, కొత్తపల్లి రత్నం, కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ బండారు పల్లి శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ రావుల



తిరుపతి రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేద్రమ్మ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, రావుల నర్సింహా రెడ్డి, మల్లయ్య ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు రామరాపు శిరీష, రాము, నేతుల సారంగం, తాళ్లపెల్లి భాస్కర్, చెన్న కేశవులు, గంధం రాజు, గందం సుధాకర్, మెడిద సంజీవ రెడ్డి, రావుల రాజు, బానోత్ శ్రీధర్, వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ డిఇ ఏ ఈ సమక్షంలోరోడ్ల పరిశీలన

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 2



పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు "యశశ్విని ఝాన్సీ రెడ్డి" ఆదేశాల మేరకు. మోంథా తుఫాన్ ప్రభావంతో భారీగా కురిసిన వర్షాల వలన రాయపర్తి మండల కేంద్రంలోని గుబ్బడి తండాలో రోడ్లు ధ్వంసం కాగా పిఆర్ అధికారులు ధ్వంసమైన రోడ్లను పరిశీలించారు,అనంతరం తాత్కాలిక మరమత్తు పనులను చేపించిన.. ఎస్ఈ శంకరయ్య డీఈ గ్యానేశ్వర్ ఏఈ శ్రీప్రియ మండల పార్టీ అధ్యక్షుడు ఈధుల కంటి రవీందర్ రెడ్డి గ పార్టీ సీనియర్ నాయకులు బిళ్ల సుధీర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్ నాయకులు: గారే బిక్షపతి,గుగులోత్ నరేందర్ నాయక్,ఎండీ ఫెరోజ్,రఫిక్,సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పూర్ ఊర చెరువు కట్టకు మరమ్మతులు పూర్తి

### కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రభాతవార్త సుబేదారి:



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హనుమకొండ గోపాల్ పూర్ ఊర చెరువులోనికి ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు చేరడంతో చెరువుకట్ట తెగిపోయి కింద ఉన్న కాలనీలు నీట మునగగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మరమ్మతు పనులు అన్ని ఆదివారంతో పూర్తయ్యాయి. అక్టోబర్ 29వ తేదీన తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుండి గోపాల్ పూర్ ఊర చెరువు సామర్థ్యానికి మించి వరద నీరు చేరడంతో చెరువు కట్ట తెగింది. దీంతో వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ఇతర కాలనీలు ముంపునకు గురయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు తెగిన చెరువు కట్టను మట్టి, ఇసుక బస్తాలతో పూడ్చి వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఆదివారం సాగునీటి పారుదల శాఖ అధికారులు ఊర చెరువు కట్ట కి సంబంధించి పూర్తిస్థాయి మరమ్మతులు చేయించారు. చెరువు కట్ట మరమ్మత్తు, పునరుద్ధరణ చర్యలను సాగునీటి పారుదల శాఖ అధికారులు డిఈఈ కిరణ్ కుమార్, డిఈ హర్షవర్ధన్, ఏఈ నజ్మా ఖానం క్షేత్రస్థాయిలో పనులు పూర్తయ్యే వరకు పర్యవేక్షి ంచారు.

### రైతులు సబ్సిడీ

## సీసీఐ కేంద్రాలకే విక్రయించాలి

### -ఎమ్మెల్యే మాధవరెడ్డి



నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త

రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధర రావాలంటే సీసీఐ కేంద్రాల వద్ద విక్రయించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని విష్వేశ్వర కాటన్ ఇండస్ట్రీలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులకు అనుకూలమైన కాలం కాలేదని అన్ని పంటలతో పాటు పత్తి పంట కూడా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. పండిన పత్తిని ఎక్కువ ధరకు విక్రయించుకోవాలంటే సీసీఐ కేంద్రాల వద్దనే విక్రయించుకోవాలన్నారు. ఏ గ్రేడ్ పత్తి క్వింటాల్‌కు రూ.8110 ఉన్నందున రైతులు తమ పత్తిని తేమ లేకుండా శుద్ధి చేసి మ్యాశ్చర్ వచ్చేటట్లు చేసుకొని అధిక ధరలకు విక్రయించుకోవాలన్నారు. సీసీఐ అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు చేపట్టాలన్నారు. కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలన్నారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రవిచందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ హరీష్‌రెడ్డి, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, స్థానిక సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రభాతవార్త

సుబేదారి,ప్రభాతవార్త

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (03/11/2025) రోజున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు, నష్ట ప్రభావం పై ప్రాథమిక అంచనా కోసం సర్వే చేస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నాటి ప్రజావాణి రద్దు కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రకటనలో వెల్లడించారు.

## శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని దేవాలయంలో కార్తీక దామోదర తులసి, శ్రీకృష్ణ కళ్యాణం, మహోత్సవం ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జిల్లా కేంద్రం కూరగాయల మార్కెట్ లోని, శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని, కార్తీక దామోదర తులసి, శ్రీకృష్ణ కళ్యాణం, మహో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజు ఎంతో పవిత్రమైనదిగా భావించి సాలగ్రామ దానం, కుష్మాండ దానం, దీపదానం, వత్తులు





వెలిగించడం, ఎంతో వైభవంగా మాతలందరూ జరిపారు. వచ్చిన భక్తులందరికీ, తీర్థ ప్రసాదాలు, మరియు స్వామివారి ప్రసాదంగా అన్నప్రసాదాన్ని విందు భోజనంగా అందించారు. బ్రాహ్మణులందరికీ విందు భోజనం, వడ్డించారు. ఈ మహా అన్నప్రసాదంలో దాదాపు 500 మంది పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ నాటి కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, ఫౌండర్ మరియు ట్రస్ట్ సభ్యులు, బాసెట్టి లవకుమార్, మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, గౌరిశెట్టి రామ్మూర్తి దేశాయ్, మరియు కమిటీ సభ్యులు ఆలయ ఈవో ఎస్. సురేందర్ గార్ల పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ రుద్రంగి శశాంక శర్మ భార్గవ శర్మ రుద్రంగి గోపాలకృష్ణశర్మ లక్ష్మనాచార్య శర్మ వైదిహిక క్రతువు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

నల్లబెల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త



అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం రోజున నల్లబెల్లి మండలం కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసినమెంత వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి హామీ ఇచ్చారని, వ్యవసాయ అధికారులను వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న, వరి పంట వరి పంట పొలాలను వద్దకెళ్లి సర్వే చేసి అందించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారనానరు. రాజకీయాల కతీతంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎమ్మెల్యే మాధవ రెడ్డి సహకారంతో నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇఫ్తార్ శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు బౌ సింగ్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు వైనాల పవన్, నందిగామ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జంగిలి మోహన్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

## కాలనీ సూచిక బోర్డులను ఏర్పాటు చేసిన హనుమాన్ నగర్ కాలనీవాసులు



**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :**

పట్టణంలోని వెల్లుల్ల రోడ్ లో గల ఏడో వార్డులో హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వీధులలో ఏడు సంఖ్య ఆధారంగా సూచిక బోర్డులను ఆదివారం ఏర్పాటు చేశారు. అనంతరం హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వంగపల్లి రఘుపతిరావు మాట్లాడుతూ... నూతనంగా వారి వారి బంధువులు ఇండ్లకు వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా వీధి సంఖ్యచే నేరుగా వారి బంధువుల ఇంటి వద్దకు చేరు కోవటానికి అనుకూలంగా ఉంటుందని అలాగే కొరియర్ పార్సిల్స్ వచ్చిన వారికి అడ్రసులు తెలియక పోవడంతో ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు.ఇట్టి సూచిక బోర్డులకు కె. వీరేశం ఆర్థిక సహాయం అందించి బోర్డులను ఏర్పాటు చేసినందుకు కాలనీవాసులు వారిని అభినందించారు హనుమాన్ నగర్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరైనా దాతలుగా నిలిచేవారు ముందుకొచ్చి హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ కొరకు ఆర్థిక సహాయాన్ని అందించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రఘుపతిరావ్, ప్రధాన కార్యదర్శి గంగుల భూమనందం ( నందు) మరియు సొసైటీ సభ్యులు నడికట్ల గంగాధర్,గుంటుక గంగాధర్, గుండబోయిన గణేష్, సీనియర్ పాత్రికేయులు రాసమెల్ల చంద్రశేఖర్, ద్యావనపల్లి ప్రసాద్, బాలరాజ్, రాకేష్, శ్రీనివాస్, వీరేశం, సతీష్, సత్యనారాయణ, అంజయ్య, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల ఆధ్వర్యంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠపన ఉత్సవాలు

### సామూహిక కుంకుమార్చన,గణపతి హోమం.



**మెట్ పల్లి కల్చరల్ ,ప్రభాతవార్త :** గంగపుత్రుల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన, హోమం గంగాపుత్ర సంఘం ఆధ్వర్యంలో మెట్టుపల్లి పెద్ద చెరువు వద్ద గంగా మాత దేవాలయ లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఉదయం గణపతి హోమము పుణ్యవచనం స్థాపిత దేవా హవనాం మంత్రపుష్పం నిర్వహించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వ హించారు మహిళలతో కుంకుమ పూజలు నిర్వహించారు వేద మంత్రాలతో మూల మంత్ర హోమములు స్వప్నం ధాన్యపల పుష్ప షయ్యాది వాసనం మంగళహారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు పర్రె శంకర్ మాట్లాడుతూ... మూడు రోజులపాటు ప్రతిష్టా కార్యక్రమం ఉంటుందని సోమవారం రోజు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మరియు కళ్యాణం జరుగును అన్నా ప్రసాదము కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు .ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పర్రె శంకర్,గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్, బెస్త సంఘం అధ్యక్షులు మాన్కాల చిన్నయ్య,ఆర్మూర్ రాజేష్, కుడుముల సాయన్న,మాన్కాల పోచయ్య, మగిడి సురేష్, పర్రే నర్స య్య, ఆర్మూర్ గంగన్న,పారుపల్లి రమేష్, పరిమి లక్ష్మణ్,పారిపెల్లి కిషన్, ఆర్మూర్ రంజిత్,మాన్కాల గంగాధర్, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు.మండలంలోని ఆత్మకూర్, జగ్గసాగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆదివారం ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం రైతులకు అన్ని విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో ఏఎంసి డైరెక్టర్లు మానాల లింగారెడ్డి,పుప్పాల గంగాధర్, మ్యాక్స్ చైర్మన్ డబ్బా రాజారెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి,నాయకులు పిడుగు అంజయ్య,ముస్కు నర్సింగు,కాటిపెల్లి ప్రదీప్ రెడ్డి,పుల్ల జగన్,పిడుగు రాజ్ కుమార్,జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా.రఘు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. చిట్నేని రఘు జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గుండ్ల పోచంపల్లి లో ఆరోగ్య భారత్ (ఏబీ) ఆసుపత్రి ప్రారంభించిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వైద్యులు చిట్నేని రఘును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత కాలంలో పేద ప్రజలకు కూడా తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు డా. రఘు ముందుకు రావడం అభినంద నీయమన్నారు. వారు అందిస్తున్న మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ సేవలను సైతం కొనియాడారు. పేద ప్రజలకు సాయం చేయడానికి వైద్యులు చిట్నేని రఘు ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు.డా.రఘు వైద్య సేవలతోపాటు సామాజిక సేవలను సైతం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మల్లాపూర్ ప్రభాతవార్త**



మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో నిర్వహిస్తున్న సాతారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం రోజున కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మెన్ వంతడుపుల పుష్పలత నర్సయ్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ధరల్లో నమ్మి మోస పోవద్దని ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి. డైరెక్టర్ లు. చౌడారపు శ్రీనివాస్,బాపురెడ్డి, వీడీసీ చైర్మన్ కటకం బుచ్చిరెడ్డి, చిన్నరెడ్డి,కుర్మ తిరుపతి,లక్ష్మి శ్రీనివాస్, బడే శేఖర్, బడే బాలు, బల్సు రాజారెడ్డి.,ఇప్ప రవీందర్, నిర్వాహకులు డిటి శివ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

### రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల హన్మండ్లు యాదవ్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల హన్మండ్లు యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో హనుమాన్లు యాదవ్ మాట్లాడుతూ చిన్న శ్రీశైలం యాదవ్ పేదల పెన్నిధి ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు అని కొనియాడారు. నవీన్ యాదవ్ రౌడీషీటర్ అని ప్రతిపక్షాలు విమర్శించడం సిగ్గుచేటన్నారు. నాణానికి రెండు వైపులా చూడాలని ప్రతిపక్షాలకు హితవు పలికారు. శ్రీశైలం యాదవ్ పేదల కోసం అహర్నిశలు కృషి చేసే దయామయుడన్నారు. జూబ్లీహిల్స్ పేదల బస్తీల్లో శ్రీశైలం యాదవ్ చేసిన సేవ కార్యక్రమాల గురించి ప్రతిపక్షాలు సర్వే నిర్వహిస్తే తెలుస్తుందని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం యాదవ సంఘం మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రచారంలో యాదవ సంఘం నాయకులు వెంకట్రావుపేటకు చెందిన గోపనవేణి తిరుపతి యాదవ్, హైకోర్టు అడ్వకేట్ ఎర్రోళ్ల వంశీ యాదవ్ తదితరులున్నారు.

## ఆర్టీసీ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**



ఆర్టిసి ఎండి నాగిరెడ్డి ఆదేశాల మేరకు మెట్ పల్లి డిపోలో విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞను ఆదివారం జరిపారు. డిపో మేనేజర్ దేవరాజ్ ఆధ్వర్యం లో ఆర్టీసీ అధికారులు సిబ్బందిచే ఆర్టీసీలో పారదర్శకత, బాధ్యత, న్యాయ సమానత ఆధారంగా సంస్థ పాలనకు కట్టుబడి ఉంటా మని, ఏదైనా అవినీతి సంఘటన తెలిసినప్పుడు సంబంధిత అధికారికి సంస్థకు నివేదిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.ఐ ప్రమీల, హెడ్ కానిస్టేబుల్ ముజీబ్, శంకర్ రెడ్డి, రమేష్, సాయి చరణ్, వేముల వేణు ఆర్టీసీ అన్ని విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులకు ఎయిర్ పోర్ట్ లో హెల్ప్ డెస్క్ సేవలు

### ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు రాజ గౌడ్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** గల్ఫ్ దేశాలకు వెళ్లే తెలంగాణ కార్మికుల కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో హైదరాబాదులో ని శంషాబాద్ జీఎంఆర్ ఎయిర్పోర్టులో ప్రవాసి సహాయతా కేంద్రం (మైగ్రెంట్ హెల్ప్ డెస్క్ )ను ఏర్పాటు చేసినట్లు ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ ఆదివారం స్థానిక విలేకరులతో తెలిపారు. గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాలకు వెళ్లేటప్పుడు ఈ సహాయ కేంద్రం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గల్ఫ్ కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలను కొనియాడారు. రాజా గౌడ్ వెంట నీరజ్, వివేక్, రతన్, సంసద్, గిరిబాబు, గల్ఫ్ కార్మికులు ఉన్నారు

## ఘనంగా మైసమ్మ వార్షికోత్సవ వేడుకలు

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*



పట్టణ పాత బస్టాండ్ పరిసరాల్లో వెలసి ఉన్న శ్రీ మైసమ్మ మాత దేవాలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించగా, భక్తులు అమ్మవారి దర్శనం చెసుకుని, అలంకరణలు, పూల హారాలు, నైవేద్యాలు, వివిధ కానుకలను సమర్పించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్మాట్లాడుతూశ్రీ మైసమ్మ తల్లి కృపతో సిరిసిల్ల పట్టణం ఎల్లప్పుడూ శాంతి, సమృద్ధి, సౌభాగ్యాలతో ముందుకు సాగాలనన్నారు. మైసమ్మ అమ్మవారి వార్షికోత్సవం కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు, ప్రతి భక్తుని హృదయంలో ఉన్న భక్తి, సేవాభావం మరియు సామాజిక బాధ్యతలు ఒకే వేదికపై కలిసే పవిత్ర సమయమన్నారు. ఈ కార్యకమాన్ని విజయవంతంగా నిర్వహించిన దేవాలయ కమిటీ సభ్యులకు, సేవాదారులకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరళ్ళ శ్రీకాంత్ గౌడ్, ఎర్రవెల్లి దేవేందర్ రావు దంపతులు వడ్లకొండ దేవదాస్ వడ్నాల శేఖర్ బాబు వడ్లకొండ వెంకట సాయి వెలిశాల అభినవ్ బుర్ర శ్రీధర్ తదితరులుతదితరులు పాల్గొన్నారు మరియు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున గీత కార్మికులు తరలి రావాలి

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలు పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట పట్టణంలో నవంబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహిస్తున్నాము. ఈ సందర్భంగా 28వ తేదీన జరిగే భారీ ప్రదర్శన, గొప్ప బహిరంగ సభ కు రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆహ్వాన సంఘం సమావేశం ఎల్లూరి గోవిందు అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం అన్నారు. 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా లాంటి హక్కులు సాధించుకున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లు గీత వృత్తి గురించి రాష్ట్ర ప్రభుత్వానికి పట్టింపే లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా ,తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఇందుకు తగిన ప్రణాళిక రూపొందించడం కోసం 3 రోజులపాటు జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోలిశెట్టి యాదగిరిరావు వికలాంగుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వీరబోయిన వెంకన్న మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు మేకనబోయిన శేఖర్ సంఘం జిల్లా కార్యదర్శి సూర్యాపేట పట్టణ మాజీ కౌన్సిలర్ పల్చ మల్సూర్ మడ్డి అంజిబాబు జిల్లా ఉపాధ్యక్షులు అబ్బ గాని బిక్షం గుణగంటి కృష్ణ ఉయ్యాల నగేష్ బత్తుల జనార్ధన్ బోడపట్ల జయమ్మ బట్టిపల్లి నాగమల్లయ్య నోముల వెంకన్న జేరిపోతుల కృష్ణ సోమగాని మల్లయ్య బెల్లంకొండ ఇస్తారు మద్దెల నరసయ్య అనంతుల చంద్రయ్య ఆకుల రమేష్ మొగుళ్ళ మహేష్ దోనేటి పిచ్చయ్య బాలగోని మురళి మండవ సైదులు కప్పల సత్యనారాయణ బొమ్మగాని మారయ్య కమ్మగాని సైదులు రాచకొండ నాగరాజు మామిడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహకారంతో ఉద్యోగుల సమస్యలకు మోక్షం

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

రెవెన్యూ శాఖ భవిష్యత్తు భూమి ఉన్నంతకాలం సజీవంగా ఉంటుందని,ఉద్యోగుల సంక్షేమం, పదోన్నతులు, మౌలిక సదుపాయాల కల్పనతో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి అన్నారు.యాదాద్రిలో ఆదివారం జరిగిన టీజీటీఏ (తెలంగాణ గజిటెడ్ తహసీల్దార్ల అసోసియేషన్), టీజీఆర్ఎస్ఏ (తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.2026 రెవెన్యూ ఉద్యోగుల పదోన్నతుల సంవత్సరం అవుతుందని,రాష్ట్ర రాజధానిలో రెవెన్యూ క్లబ్ నిర్మాణం ప్రారంభిస్తామ ని, ఫ్యూచర్ సిటీలో రెవెన్యూ హౌసింగ్ సొసైటీ కింద వెయ్యి ఎకరాల భూమి కొనుగోలు కార్యక్రమం జరుగుతోందని లచ్చిరెడ్డి వెల్లడించారు. ప్రతి జిల్లాలో రెవెన్యూ కార్యాలయాల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధననే టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.జీపీవోలు, డీటీలు, డిప్యూటీ కలెక్టర్ల నియామకాలతో శాఖలో పనిభారం తగ్గుతుందని, క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సమిష్టి నిర్ణయాలతోనే మనం ముందుకు సాగాలని,బాధ్యతతో ఉద్యోగం చేస్తూనే కుటుంబానికి సమయం కేటాయించాలని లచ్చిరెడ్డి సూచించారు.2026 జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు కూడా వెల్లడించారు.రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గత ఏడాది టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనలు, ఉద్యోగుల పదోన్నతులు, బదిలీలు, రెవెన్యూ అసోసియేషన్ భవనాల నిర్మాణం కోసం భూముల గుర్తింపు, కేటాయింపు అంశాలు చర్చించారు. ప్రభుత్వ ఉద్యోగుల హౌసింగ్ పాలసీ, నగదు రహిత చికిత్స అమలు, రెవెన్యూ శాఖలో శిక్షణా కార్యక్రమాలు, తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు, వాహనాలకు నిధులు, కారుణ్య నియామకాలు వంటి అంశాలపై తీర్మానాలు ఆమోదించారు.ఈ సమావేశంలో ఉద్యోగుల జేఏసీ కో చైర్మన్ కేతావత్ రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్షుడు ఎస్.రాములు, కార్యదర్శి రమేష్ పాకా, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి, కార్యదర్శి వి.బిక్షం, మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి.రాధ, సీసీఎల్ఏ యూనిట్ అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి చైతన్య కృష్ణ, టీజీటీఏ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు పొదిల రవికుమార్, టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కొండం వెంకటరెడ్డి, రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి



*చౌటుప్పల్, నవంబర్ 2ప్రభాతవార్త:*

కురిసిన అకాల వర్షాలకు వరి, పత్తి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బల్కె సత్తయ్య, జాల సత్యనారాయణ, రైతులకు చెందిన వరి, పత్తి పంటలు పూర్తిగా నేలకు ఒరిగిన పంటలను ఆదివారం సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన తుఫాను కారణంగా మండలంలోని వరి పంటలకు మరియు పత్తి చేనులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వరి చేలు నేల మీద పడడంతో వడ్లు, పొలాల్లోనే మొలకెత్తడం జరిగిందన్నారు. ఆరుకాలం కష్టపడి వేసిన పంటలు చేతికొచ్చే సమయంలో తుపాను కారణంగా తీవ్ర నష్టం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి నష్టపరిహారం అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, బోయ మంకులు, గుండెబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ మద్దతు ధరకు పత్తి విక్రయించాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ప్రభుత్వ మద్దతు ధరను పత్తి రైతులు పొందాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.మండలంలోని తాళ్లపల్లి పత్తి మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకే పత్తి అమ్మి మోసపోవద్దని అన్నారు.ఆరుగాలం కష్టపడ్డ రైతు సంక్షేమం కోసమే కొనుగోలు కేంద్రాలు ఆరంభించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్, గుడిసె ఐలయ్య,అధికార ప్రతినిధి పసుల వెంకటి,రామస్వామి, అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని పై అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ బిజెపి ధర్నా



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రధాని మోదీపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ బిజెపి నాయకులు ఆదివారము ధర్నా నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానిపై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్ యాదవ్, సర్వోత్తమ్, సత్యం, చంద్రం యాదవ్, శ్రీనివాస్, రమేష్, నవీన్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకై ప్రచారం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆదివారము ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ 72వ బూత్ నందు ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కేకే వెంట గంభీరావుపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ హమీద్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందిస్తాయి





## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీరక దారిద్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రనికి అందుబాటులో 10 ఎకరాల్లో నూతన స్టేడియం మంజూరుకు కృషి చేస్తున్న...గిరీష్ సింగ్ విద్యార్తి స్తాయి నుండి తనకు మంచి అనుబంధం.....బ్లూమూన్ క్రికెట్ పోటీలకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ హాజరయ్యారుజగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో గిరీష్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 2025 కార్యక్రమంలో పాల్గొని ట్రోఫీ నీ ఆవిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్ , స్వప్న గిరీష్,జలందర్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి,శ్రీరామ్ భిక్షపతి, విఘ్నేష్,జర్నలిస్ట్ జహీర్,స్పాన్సర్ లు శ్రీచైతన్య కళాశాల కరస్పాండెంట్ రాజేందర్,రౌతు గంగారెడ్డి,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాచార్య మహాస్వామిని
## దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తపోధనులు,పరమపూజ్యులు,శ్రీమద్ ఘణలింగ చరపట్టాధ్యక్షులు 108 షట్ స్థల బ్రహ్మ శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారిని జగిత్యాల లో దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ సందర్భంగా స్వామి వారు ఎమ్మెల్యే గారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గుంటి జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్‌లు గుర్రం రాము,రామ్మోహన్ రావు,కోటేశ్వర రావు, వంటిపులి రాము,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం
## నూతన కార్యవర్గం ఎన్నిక
### అధ్యక్షులుగా అరిగెలా శ్రీకాంత్,

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా అరిగెల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, క్యాషియర్‌గా చిత్తారి శంకర్, రైటర్ గా మారిశెట్టి సతీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అరిగెల బ్రదర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని శ్రీకాంత్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వాహకులు చిత్తాని శ్రీనివాస్, మారిశెట్టి లక్ష్మణ్, బండారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అపి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 20 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు.అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,నాయకులు అడ్వకేట్ శ్రీరాములు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,సత్తి రెడ్డి,శ్రీరామ్ భిక్షపతి,మాజీ కౌన్సిలర్ క్యాదసు నవీన్,చంద్ర మోళి,తిరుపతి గౌడ్,ఆసుపత్రిసిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన
## ఆటోమొబైల్ మెకానిక్ నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ ఆటోమొబైల్ మెకానిక్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్బర్ హుస్సేన్ , మాజీ అధ్యక్షులు ప్రభాకర్ ,చారి,అజీజ్, శివ, కిషోర్ ,దేవయ్య,ఎండి రజియోద్దీన్, సిహెచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో
## రోడ్డు మైసమ్మ బోనాల పండుగ

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని టాక్సీ జీప్ యూనియన్ సభ్యులు అంతా కలిసి రోడ్డు మైసమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. ఇటీవల టాక్సీ జీప్ యూనియన్ సభ్యులు అంతా కలిసి రోడ్డు మైసమ్మ తల్లి మందిరాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రోడ్డు మైసమ్మ పూజా కార్యక్రమాల అనంతరం బోనాల పండుగ ఘనంగా నిర్వహించుకోవాలని సభ్యులంతా కలిసి నిర్ణయించుకొని ఆదివారం రోజు డప్పు చప్పుళ్ల మధ్య, కులహాల నడుమన బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన టాక్సీ ,జీపు యూనియన్ సభ్యులు అందరూ పాల్గొని ఆనందోత్సాహాలతో ఆడి పాడారు. రోడ్డు మైసమ్మ తల్లి మమ్మల్ని చల్లగా చూడాలని మొక్కలు చెల్లించుకున్నారు. చూడటానికి చూడముచ్చటగా కన్నుల పండుగగా దావత్ వాళ్ల చప్పుల మధ్యన రాగాలతో పాటలతో మైసమ్మ తల్లికి మొక్కులు సమర్పించుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణ కుమారుడు రిసెప్షన్లో
## పాల్గొన్న మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ ఎల్. రమణ కుమారుడి వివాహం అనంతరం రిసెప్షన్ జగిత్యాలలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నూతన దంపతుల నుఆశీర్వదించారుఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు తెలంగాణ తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులు సుఖశాంతులతో, ఆనందమయ జీవితాన్ని గడపాలని, ఇద్దరికీ ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు.అలాగే కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఈ సన్నివేశం హర్షాతిరేకంగా సాగింది. వివిధ ప్రజాప్రతినిధులు, నేతలు, ప్రముఖులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన
## అధ్యక్షులు సత్యనారాయణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఒకరోజు నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన మహాస రాజ్యాధికారం ద్వారానే వెనుకబడిన తరగతుల సంక్షేమం సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు న్యాయవాది, మణికొండ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నవంబర్ 1 శనివారం నాడు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద షెడ్యూల్ (9) ద్వారా 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధనకై ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణకు, మహసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఏఏ సంతోష్ కుమార్, సామాజిక న్యాయ



(గ్రా వీ ం ణా బి వృ ద్ధి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యవర్గ సభ్యులు,గడేకర్ల (గద్వాల) సత్యనారాయణ, బిళ్లకంటి రవికాంత్, సప్పిడి శ్రీనివాస్, ప్రత్యేక ఆహ్వానితులు కొత్తపల్లి శ్రీకాంత్, రాష్ట్ర మున్నూరుకాపు యువక మండలి పూర్వ ప్రధాన కార్యదర్శి కైలాస నాగేష్ తదితరులు సంఘీభావం తెలిపారు. మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ,మాజీ మంత్రివర్యులు గోడిశెల రాజేశం గౌడ్ తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాజీ మాత్రివర్యులు తదితరులు ప్రసంగించారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకైనా సిద్ధమే

◆6న గనులు, డిపార్ట్‌మెంట్‌లపై, 8న జిఎం కార్యాలయాల ముందు నిరసనలు

◆ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగ్‌లో యాజమాన్యం అంగీకరించిన సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకైనా సిద్ధమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో 2014 నుంచి 2023 వరకు కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగులు జరగలేదని, రాజకీయ జోక్యంతోనే కార్మికులకు సంబంధించిన ప్రకటనలు చేసే వారని ఆయన అన్నారు. 2023లో ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన అనంతరం వివిధ స్థాయిల్లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో యూనియన్ పెట్టిన కార్మికుల సమస్యల్లో కొన్ని యాజమాన్యం పరిష్కరించినప్పటికీ, అమలు పరచడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 6న అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో మెమోరాండాలు నిరసన, ధర్నా వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 8న జిఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలను కలుపుకొని




దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. 8 తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కలవడం జరుగుతుందని, సమస్యలను వారికి వివరించి పరిష్కరించకుంటే కార్మిక సంఘాలను కలుపుకొని జెఏసి ఏర్పాటు చేసి సమ్మెకు పిలుపు నివ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 6, 8న జరిగే ధర్నా, నిరసనలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాజ్ కుమార్ కార్మికుల కు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాశ్, ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వైవి.రావు, ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, నాయకులు రంగు శ్రీను, సంకె అశోక్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, ఎ.రవికుమార్, గొడిశల నరేశ్, అటికేటి రాజు, బి.శ్రీరాములు, కొప్పుల లింగయ్య, కొరిమి శ్రావణ్ కుమార్, పెరుమాండ్ల రమేశ్ గౌడ్, ఎవిఎస్.ప్రకాశ్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువ కార్మికుల చైతన్యంతోనే సంస్థలు, కార్మిక సంఘాల మనుగడ సాధ్యం

సిఐటియు ఆల్ ఇండియా సెక్రటరీ సుదీప్ దత్తా

గోదావరిఖని, ప్రభాతవార్త:



యువ కార్మికుల చైతన్యంతోనే సంస్థలు, కార్మిక సంఘాల మనుగడ సాధ్యమని సిఐటియు ఆల్ ఇండియా సెక్రటరీ సుదీప్ దత్తా అన్నారు. గోదావరిఖనిలోని ఆర్‌సిఓఎ క్లబ్‌లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సింగరేణిలోని యువ కార్మికుల అవగాహన సదస్సు ఆదివారం జరిగింది. సిఐటియు ఆల్ ఇండియా సెక్రటరీ సుదీప్ దత్త ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక సంఘాలలో యువ కార్మికుల భాగస్వామ్యం పెరిగితేనే కార్మికుల హక్కులు కాపాడుకోగలుగుతామని, భవిష్యత్తు అంతా యువ కార్మికులదేనని అన్నారు. ప్రస్తుతం యువ కార్మికులు కార్మిక చట్టాలపై మరింత అవగాహన పెంచుకోవాలని, అప్పుడే రాజకీయంగా ప్రభుత్వాలు తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయడానికి మరింత అవకాశం ఉంటుందన్నారు. సిఐటియుగా యువ కార్మికులను నాయకులుగా తీర్చిదిద్దేందుకు బ్రాంచి, రాష్ట్రస్థాయిలోనూ క్లాసులను నిర్వహిస్తున్నామని, యువ కార్మికులందరూ వీటిని సద్వినియోగం చేసుకుని మరింత ఉత్సాహంగా కార్మిక సంఘాల పిలుపులలో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, భూపాల్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహా రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.నాగరాజు గోపాల్, ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఎస్‌కె గౌస్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, దాసరి సురేశ్, వంగల శివరాం రెడ్డి, ఎ.శంకరన్న, ఆర్జీ 2 అధ్యక్ష కార్యదర్శులు, వినయ్, కుంట ప్రవీణ్ కుమార్, ఎస్.వెంకన్న, మామిడాల శ్రీహరి, ఆర్జీ 3 అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, డి.కొమరయ్య, ఈ.కుమార్, మందమర్రి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి, అల్లి రాజేందర్, యువ కార్మికులున్నారు.

# ఓ వర్గం ఓట్ల కోసం దిగజారి మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి

సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఓ వర్గం ఓట్ల కోసం ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి దిగజారి మాట్లాడారని బిజెపి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మండిపడ్డారు. బిజెపి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ వర్గాన్ని సంతృప్తి పరచడానికి ఆ వర్గం ముందు భారత దేశ ఔన్నత్యాన్ని, గౌరవాన్ని కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పాకిస్తాన్ పహల్గాంపై దాడి చేస్తే దానికి బదులుగా ప్రధాని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌ను కకావికలం చేసి ప్రపంచమే నివ్వరపోయేలా కోల్కొలేని దెబ్బతీయడం జరిగిందని, కానీ సిఎం రేవంత్ రెడ్డి కల్లు తాగిన కోతిలా, పిచ్చితో మదమెక్కి బిజెపిపైన, ప్రధాని మోడీపైన అసభ్యకర వ్యాఖ్యలు చేయడం దిగజారుడు విధానానికి నిదర్శనం అన్నారు. అదే వర్గాన్ని సంతృప్తి పరచడానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం, అలాగే ముఖ్యమంత్రి కాంగ్రెస్‌కు ఓట్లు వేయకపోతే పథకాలు రద్దు అవుతాయంటూ ఓటర్లను బెదిరించడం, ఎన్నికల కోడ్



ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. వెంటనే బిజెపిపై చేసిన వ్యాఖ్యలను సిఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కార్యదర్శి దాడి సంతోష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, వొళ్లె తిరుపతి, రాజాం మహంత కృష్ణ, పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, మామిడి ఉమేష్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్, నబ్బు మల్లయ్య, కోశాధికారి గాధసి సతీష్, కార్యదర్శులు పోగుల రాజు, శిలారపు మహేష్, ముంజ రాజేంద్రప్రసాద్, బిజెవైఎం నాయకులు ఉప్పు కిరణ్, ఎర్రోల్లా శ్రీకాంత్, పడాల శ్రీనివాస్, బొడ్డుపల్లి సంపత్, మధుకర్, అంజి, సదానందం, హరీష్, సదయ్య, దినేష్, ఆకాష్, రాజు తదితరులున్నారు.

## నేడు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** లయన్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నట్లు జోన్ చైర్ పర్సన్ నార్ల ప్రసాద్, ఐ విజన్ కో ఆర్డినేటర్ జోన్ 2 కోదాటి ప్రవీణ్, ప్రెసిడెంట్ కొమురవెల్లి సుధాకర్, సెక్రటరీ నటరాజశేఖర్, ట్రెజరర్ కట్కూరి శ్రావణ్, క్లబ్ సర్వీస్ చైర్ పర్సన్ కొమురవెల్లి రాహుల్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఎస్టీపీసీ సాయి సేవా సమితిలో ఈ కార్యక్రమం నేడు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతుందని తెలిపారు. శిబిరానికి వచ్చేటప్పుడు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆపరేషన్‌కు వెళ్లే వారు తప్పనిసరిగా ప్లేటు, గ్లాస్, దుప్పటి తెచ్చుకోవాలని, మరిన్ని వివరాలకు 9701348999, 9849579883 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త:





సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆర్జీ 1 జనరల్ బాడీ సమావేశం ఉపేందర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీటిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం పట్టించుకోక పోగా, కార్మికులపై తీవ్రమైనటువంటి భారాలను మోపుతున్నారని అన్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, దానికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సిహెచ్. ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల కుమారస్వామి, కోశాధికారిగా ఇండ్ల ఓదెలు, ఉపాధ్యక్షులుగా పొనగంటి రవి, దాసరి స్వప్న, సహాయ కార్యదర్శులుగా రాజులతోపాటు 11 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సంధ్య, శేఖర్, నరేష్, అంజయ్య, రాకేష్ తదితరులున్నారు.

## సీఎం అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి ధర్నా

సుల్తానాబాద్, ప్రభాతవార్త



జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, బిజెపి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ సీఎం కేంద్ర మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సీఎం ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, జరగబోవు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కందుల శ్రీనివాస్, మహేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతి

కాల్వ శ్రీరాంపూర్ : ప్రభాతవార్త:



కారు డ్రైవర్ ఎండి షబ్బీర్ అలీ అజాగ్రత్త వల్ల వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మీర్జంపేట గ్రామంలో జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన రామంచ సురేందర్ శనివారం రాత్రి కాలినడకన వెళుతున్న సురేందర్ నో ఢీకొనగా సురేందర్ తలకు తీవ్ర గాయలు స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం తెలుపగా చికిత్స కోసం కరీంనగర్ హాస్పిటల్ తరలించగా, మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం హాస్పిటల్ కు తరలించి చికిత్స కొనసాగిస్తుండగా మృతి పొందాడు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## ఆర్టీసీ సంస్థ కార్మికుల శ్రమ దోపిని తగ్గించాలి

-- ఆర్టీసీ జేఏసి కో కన్వీనర్ టి. థామస్ రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ఆర్టీసీ సంస్థ చేస్తున్న కార్మికుల శ్రమ దోపిడీని తగ్గించాలని టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ జేఏసీ కో కన్వీనర్ టి. థామస్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూరాబాద్ బస్టాండ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గతంలో కన్నా ఆర్టీసీ కార్మికుల శ్రమ దోపిడి ప్రస్తుత కాలంలో పెరిగిందని, ఎంతో మంది కార్మికులు అధికారుల ఒత్తిడి వల్ల మానసిక శారీరక సమస్యలతో బాధపడుతూ ఇబ్బందులు పడుతూ విధులు కొనసాగిస్తున్నారన్నారు. ఎంతో మంది డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులు మానసిక ఒత్తిడి వల్ల మరణిస్తున్నారని అన్నారు. గతంలో హైర్ బస్సులతో ఆర్టీసీ ప్రైవేటు పరం చేయాలని చూసినా అప్పటి ప్రభుత్వాలను కార్మిక సంఘాలు అడ్డుకోవడం ద్వారా ఆగిపోయాయని, నేడు ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో డిపోలే ప్రైవేట్ పరం అయ్యాయని అన్నారు. లేబర్ యాక్ట్ ప్రకారం కార్మికులు చేయవలసిన పని గంటలకన్నా ఎక్కువ పని గంటలు కార్మికులతో చేయిస్తున్న సంస్థ వారికి వేతనాలు ఇవ్వడంలో మాత్రం శ్రద్ధ చూపడం



లేదన్నారు. మహాలక్ష్మి పథకం పెట్టడం ద్వారా కార్మికులకు ఒత్తిడి పెరిగిందని, మహిళల టికెట్ల డబ్బులు సంస్థకు ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల సంస్థ తీవ్రత తీవ్రమైన నష్టాల్లో ఉందని అన్నారు. ఆర్టీసీ అధికారులు జీరో టికెట్ కాకుండా డబ్బులుఎన్ని తెచ్చావు ఎందుకు తేవడం లేదు అంటూ కండక్టర్లను ఒత్తిడి చేయడం వల్ల వారు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసి చైర్మన్ టిఎస్ సింగ్, వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, ఆగయ్య, సమ్మిరెడ్డి, వెంకటరెడ్డి, రాజమౌళి, సారయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## పెన్షన్ డబ్బుల కోసం తల్లిని వేధించిన కొడుకు

న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వృద్ధురాలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:



హుజూరాబాద్ పరిధిలోని పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన అజ్మత్ బి (వృద్ధురాలు) తన సొంత కొడుకు నుంచి నిత్యం వేధింపులు ఎదుర్కొంటూ న్యాయం కోసం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడం కలకలం సృష్టించింది. మరణించిన తన భర్త ప్రభుత్వ ఉద్యోగి కావడంతో అజ్మత్ బి కి కుటుంబ పెన్షన్ వస్తుంది. ప్రస్తుతం ఆమె ఈ పెన్షన్ డబ్బులతోనే తన కూతుర్ల వద్ద ఆశ్రయం పొందుతూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఆమె కొడుకు అజిత్ ఖాన్ ఆ పెన్షన్ డబ్బులను ఆశించి ప్రతిరోజూ వేధిస్తున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. " నాకు మందులకు కూడా డబ్బులు లేకుండా, ప్రతి రోజూ తాగి వచ్చి పెన్షన్ డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నాడు " అని వృద్ధురాలు కన్నీరుమున్నీరయ్యారు. ఈ వేధింపులు భరించలేకనే పోలీసులను ఆశ్రయించినట్లు ఆమె పేర్కొంది.

-- పోలీసులను ఆశ్రయించిన తల్లి...



వృద్ధాప్యంలో కనీస భద్రత లేకుండా చేసిన కొడుకు అజిత్ ఖాన్ వేధింపులు తట్టుకోలేక, తన భవిష్యత్తు అవసరాల కోసం వచ్చే పెన్షన్ డబ్బులు తనకు దక్కేలా చూడాలని కోరుతూ అజ్మత్ బి పోలీసులను వేడుకున్నారు. కొడుకుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా బల్మూరు వెంకట్ జన్మదిన వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:


కమలాపూర్ బస్టాండ్ కూడలి వద్ద ఆదివారం ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరు వెంకట్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండవు చరణ్ పటేల్ మాట్లాడుతూ బల్మూరు వెంకట్ 2022లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం లో పోటి చేసి కాంగ్రెస్ పార్టీ నిర్జీవంగా ఉన్న సమయంలో పార్టీకి జీవం పోసి కార్యకర్తలను ఆదుకుంటూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఉంది అని ధైర్యం కల్పించారని తెలిపారు. ఇప్పుడు బల్మూరు వెంకట్ మళ్ళీ హుజూరాబాద్ నియోజకవర్గం ప్రాతినిధ్యం వహించి కాంగ్రెస్ పార్టీని బలపరిచి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున హుజూరాబాద్ నియోజకవర్గంలో పోటి చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఇల్లంతకుంట దేవాలయ డైరెక్టర్ రేక్కల నారాయణ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ ఇంచార్జీ బోయిని హనుమాన్, కానిపర్తి మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్, కొండ తిరుపతి, ఇనగాల భిక్షపతి, పాక రాజు, లింగయ్య, శ్రీనివాస్, వెంకటేష్, క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, రాజేష్, రజినీ, దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని పరామర్శించిన మాజీ ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవల హైదరాబాద్ మహా నగరంలో మృతి చెందారు. ఆదివారం వీణవంక మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి హైదరాబాద్ లోని హరీష్ రావు గృహానికి చేరుకొని, మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆయన తండ్రి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## కరాటే పోటీలలో హుజూరాబాద్ విద్యార్థుల ప్రతిభ

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:



కాజీపేటలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో హుజూరాబాద్ పట్టణానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచారని గ్లోబల్ షోటో కాన్ కరాటే దో ఇండియా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. వివిధ సంవత్సరాల విభాగాలలో కటాస్ లో ఎస్కే సాదుల్లా బాబా, జున్ను, కావ్య, జి. నక్షత్ర, సిహెచ్ సాయి చరణ్, పి. సహస్ర, పి. నిసి, పి. కిరణ్, అమన్ లకు గోల్డ్ మెడల్స్ సాధించారని తెలిపారు. కాగా 8 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల విద్యార్థులను కరాటే మాస్టర్ జలీల్ ను పలువురు విద్యాభిమానులు, క్రీడాభిలాషులు అభినందించారు.

## సత్తుపల్లిలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ విగ్రహం

ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట..

...సత్తుపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త సమాజంలోని అట్టడుగున జీవిస్తున్న బడుగు బలహీన వర్గాల,పేద ప్రజల కోసం చివరి నిమిషం వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వంగవీటి మోహనరంగా అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారి వద్ద సుమారు 7 అడుగుల ఎత్తులో మున్నూరు కాపు సంఘం ,వంగవీటి మోహన్ రంగా యూత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ కాంస్య విగ్రహాన్ని ఆయన తనయుడు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ రాజకీయ పార్టీలకు అతీతంగా పేద ప్రజల అభ్యున్నత కోసం పనిచేసిన బెజవాడ బెబ్బులిగా,వెలుగొందినమహానీయుడని,ఆమెకొనియాడారు. సత్తుపల్లి పట్టణంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం, వంగవీటి మోహన రంగా యూత్ సభ్యులకు ఆయన తనయుడు వంగవీటి రాధా, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## పి.డి.యస్.యూ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి

.సత్తుపల్లి నవంబర్ 2 ప్రభాత వార్త:

ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను అడ్డుకునే దిశగా, సమానత్వ సమాజ స్థాపనకు సంకల్పంగా ఈనెల 4వ తేదీన సత్తుపల్లి కేంద్రంగా పి.డి.యస్.యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను నిర్వహించనున్నట్లు పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ తెలిపారు.స్థానిక నీలం రాంచంద్రయ్య భవన్ లో ఆదివారం జరిగిన పి.డి.యస్.యూ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూరాష్ట్రం ఏర్పడ్డాక విద్యా వ్యవస్థలో మార్పులు వస్తాయని ప్రజలు ఆశించినప్పటికీ, బీఆర్ఎస్ పాలనలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ విద్యా రంగం మరింత దెబ్బతిందని విమర్శించారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఆసరాగా నిలిచిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లలో నిరక్ష్యం కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.శాస్త్రీయ, ప్రజా విద్యా పరిరక్షణ, ఉద్యోగ,ఉపాధి అవకాశాల సాధనకై పి.డి.యస్.యూ నిరంతర పోరాటాలు కొనసాగిస్తోందని తెలిపారు.1960లలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాల ప్రభావంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా పుట్టిన పి.డి.యస్.యూ, జార్జ్ రెడ్డి వంటి వీర విద్యార్థుల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి దిశా నిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు.ఈ మహాసభలు విద్యార్థి ఉద్యమ చరిత్రలో మరో మైలురాయి కానున్నాయని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామిక వాదులు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయకులు నవీన్, ఈశ్వర్, సాధిక్ పాషా, ఫారిద్ , చెన్నకేశ్వర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి

## బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజి రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త :



దేశ సైనికులను కించపరుస్తు చేసిన వ్యాఖ్యలకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షుడు కంది రాజి రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. జుబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాకిస్థాన్ పై భారత సైనికులు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ని అవమానపరిచేలా, సైన్యం యొక్క ధైర్య సాహసాల్ని కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ దేశ సైనికులు ప్రాణాలకు తెగించి శత్రుదేశంపై చేసే యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాడు రాహుల్ గాంధీ, నేడు రేవంత్ రెడ్డి కూడా దేశ సైనికుల్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ దేశం ముఖ్యం కాదు, కేవలం ఓట్లు సీట్లు మాత్రమే ముఖ్యం అని మరొకసారి నిరూపించుకుందన్నారు. సైనికుల ఆత్మ త్యాగాల్ని అవమానపరుస్తున్నారని



దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర పోలీసులు దేశద్రోహులకి మద్దతుగా ఉన్నట్టు పోలీసు చర్యలను బట్టి తెలియవచ్చిందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ దహనం చేసినప్పుడు పోలీసులు పట్టించుకోలేదని, బిజెపి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం బట్టి చూస్తేనే తెలుస్తుంది అన్నారు. జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకటై రెండు పార్టీలు డ్రామాలు చేస్తున్నాయని జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు తమ తెలివితో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. దేశద్రోహుల నాయకుల పార్టీలకు ఓట్లు వేయొద్దని, ధర్మం కోసం దేశం కోసం పనిచేసే వ్యక్తులకే ఓటు వేయాలని కోరారు. మళ్లీ ఇటువంటి వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులుచేస్తే ఊరుకునేది లేదని సీఎం ఆఫీస్ ని ముట్టడించడానికి అయినా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలధ్యక్షుడు రాపాక ప్రవీణ్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు

# అకాల వర్షాలకు పంట నష్టం

- ◆వరి కొనుగోలు కేంద్రాలలో తడిచిన ధాన్యం
- ◆భూజు పట్టిన ధాన్యం
- ◆ఇంకా ప్రారంభం కాని వరి కొనుగోలు కేంద్రాలు
- ◆పరిశీలించని అధికారులు

సారంగాపూర్ ప్రభాత వార్త:







అకాల వర్షం రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. చేతికొచ్చే సమయంలో వానలు పడటంతో నష్టం తప్పేలా లేదు. మండలాల్లో వేల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేశారు. తొలకరిలో అధిక వర్షాలు,



వరదలకు నష్టపోయిన కర్షకులు దాళ్వా పంటలోనైనా గట్టెక్కుదామనే ఆశతో పొలం బాట పట్టారు. సాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటూనే ముందుకు సాగారు. అష్టకష్టాలు పడి పంటను పండించారు. నిన్నటి వరకు బంగారు రంగులో మెరిసిపోతూ కలకల్లాడిన చేలు ఈదురు గాలులతో కూడిన వర్షానికి నేలకొరిగాయి. మరోవైపు రెండు రోజుల క్రితం కోసి ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యపు రాశులను ఎండబెట్టేందుకు అన్నదాతలు నానా తంటాలు పడుతున్నారు. ధాన్యం రాశుల కిందకు వర్షపు నీరు చేరితే రంగు మారటమే కాక మొలకలస్తాయని రైతుల ఆందోళన చెందుతున్నారు.కొన్ని కొనుగోలు కేంద్రాల్లో తడచిన ధాన్యం భూజు పట్టిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మిషన్ కోత వల్ల పంట దిగుబడి తగ్గుతుందని రైతులు వాపోతున్నారు వాతావరణ అనుకూలించకపోతే పంట చేతికి రాదని వాపోతున్నారు మండలం లో ని బట్టపెల్లి, పోతారం,రేచపల్లి సారంగాపూర్, ఆయా గ్రామాల్లో మూడు రోజుల క్రితం కురిసిన వరి పంట నెలకొరిగాయి, పంట చాలా నష్టం వాటుళ్ళింది అని మండలం ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు

### స్పష్టత కరవు

ప్రారంభం కాని వరి కొనుగోలు కేంద్రాలు

వారం రోజుల క్రితం నుంచి వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరి ధాన్యం పోసినారు కాని ఇంత వరకు ప్రారంభం కాలేదురంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేస్తారా? లేదా? అనే విషయంపై స్పష్టత కరవైంది. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇస్తే మేలు జరుగుతుందని, లేకపోతే మరింత నష్టపోవాల్సి వస్తుందని కర్షకులు చెబుతున్నారు.

..మెడిపెల్లి ఆనంద్ రెడ్డి

గ్రామం లో వరి పంట 3ఎకరాల్లో సాగు చేశాను,. మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి పంట మొత్తం నెలకొరిగింది వరి ధాన్యం మొత్తం తడిచిపోయింది, గ్రామం లో చాలా రైతుల వరి పంట నష్టం వాటిల్లింది ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

..రైతు, రేచపల్లి

మండలం లో బట్టపెల్లి, పోతారం గ్రామాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం వరి పంట 100 ఎకరాల్లో నష్టం వాటిల్లింది, ఇంకా మిగతా మండలం లో ని ఆయా గ్రామాల్లో అంచనా వేసి పంట నష్టం పై నివేదిక పై అధికారులకు అందజేస్తాం

...ప్రదీప్‌మండల వ్యవసాయ అధికారి, సారంగాపూర్

కరీంనగర్ వార్త

## బాపురావును పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాత వార్త:



మండల పరిధిలోని వెల్ది గ్రామంలో మాజీ సొసైటీ డైరెక్టర్ ననుమాల లస్మయ్య పటేల్ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం మృతుడి కుమారుడైన మండల కాంగ్రెస్ నేత ననుమాల బాపూరావును, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా మృతుడి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మండల మార్కెట్ చైర్మన్ మద్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రామిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, గుడాల మహేందర్ గౌడ్, గుజ్జ ప్రభాకర్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఇర్ఫాన్, కొండ్ర సురేష్, కనకయ్య, నరసయ్య, కొండయ్య, రమేష్, పరశురాములు, రంగయ్య, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం కంటి అద్దాలు ధ్వంసం

◆లింగాపూర్ గ్రామంలో ఘటన ◆దళితుల ఆగ్రహం..

మానకొండూర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కు ఉన్న కంటి అద్దాలను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షి ం చాలని ఆదివారం గ్రామ దళి తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగాపూర్ గ్రామంలోని బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కంటి అద్దాలను శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి ఉంటారని, ఆదివారం ఉదయం చూడగా విగ్రహం కంటి అద్దాలు ధ్వంసమై కనబడిందన్నారు. అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసి భారత రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచిన దుండగులను కఠినంగా శిక్షి ంచాలని గ్రామ దళిత నాయకులు డిమాండ్ చేశారు.

## బయ్యారం మండలంలో లుక్ యాప్ ఘరానా మోసం

బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 2.

సైబర్ నేరాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత అప్రమత్తం చేస్తున్నా..సామాన్యుల అత్యాశ ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారు.తాజాగా 'లుక్‌ఖ్ యాప్ 'పేరుతో వందలాది మంది మోసం పోయినట్లు మండలంలో బాధితుల ఆవేదన చెందుతున్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి.లుక్ యాప్లో రూ.20 వేలు డిపాజిట్ చేస్తే తిరిగి రోజుకు రూ.700 చెల్లిస్తారని సమాచారం.రోజు విత్ డ్రా చేసుకోవచ్చు అని,అలాగే మీ పేరుతో వేరే వాళ్లను చేర్పిస్తే అదనంగా మరో 5 వేలు ఇస్తామంటూ నమ్మించడంతో వందలాది మంది సదరు యాప్ లో పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టినట్టు సమాచారం.ఒకటి,రెండు వారాలు బాగానే చెల్లింపులు చేయడంతో చాలామంది రూ.లక్షల్లో డిపాజిట్ చేశారనీ పబ్లిక్ టాక్.తీరా సాంకేతిక కారణాలు చూపి కొన్ని వారాలుగా చెల్లింపులు నిలిపివేయడంతో మోసపోయామని యాప్ లో పెట్టుబడి పెట్టిన బాధితులుగ్రహించారు.ఎక్కడ బయటకు చెబితే పరువుపోతుందోనని పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. మండల కేంద్రంతో పాటు జగ్గతండ,వెంకట్రాంపురం,శోక్ల తండా,బాలాజీ పేట,ఉప్పలపాడు,లక్ష్మి నర్సి హపురం,గౌరారం, కొత్తపేట,ఇర్సు లాపురంతో పాటు మండల వ్యాప్తంగా వందలాది మంది యువత,గృహిణులు ఉన్నట్లు సమాచారం.వీళ్లతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు చేసే ఉపాధ్యాయులతో పాటు మరికొందరు ప్రభుత్వ ఉద్యోగులు సైతం డబ్బులు పెట్టి మోసపోయినట్లు తెలుస్తోంది.

# తిప్పర్తిలో జనాభా గణన 2027 శిక్షణ కార్యక్రమం: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తిప్పర్తి నవంబర్ 2 ప్రభాతవార్త**





జనగణన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండలం లో నిర్వహించనున్న 2027 జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ లను ఆదేశించారు. 2027 జనాభా లెక్కల సేకరణ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ముందస్తు గణన కార్యక్రమాన్ని పైలట్ పద్ధతిలో చేపట్టేందుకు ఎంపిక చేయగా, పట్టణ ప్రాంతంలో జిహెచ్ఎంసి, గ్రామీణ ప్రాంతంలో నల్గొండ జిల్లాలోని తిప్పర్తి మండలం, గిరిజన ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి.ఇందులో భాగంగా తిప్పర్తి మండలంలోని మామిడాల, ఇండ్లూరు, సర్వారం, తిప్పర్తి ,జంగారెడ్డిగూడెంలలో జనగణన చేయనున్నారు. ఇందుకుగాను 35 మంది ఎన్యుమరేటర్లు, 6 మంది సూపర్వైజర్లకు ఉద్దేశించి తిప్పర్తి రైతు వేదికలో ఆదివారం నుండి 3 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. మొదటి సారిగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహిస్తున్నందున ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వస్తే రాష్ట్ర స్థాయికి ఈ సమస్యలను తీసుకువెళ్లడం ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ముందస్తు




జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి 15 వరకు పైన పేర్కొన్న 5 గ్రామాలలో ఎన్యు మరేటర్లు ఇండ్లకు వెళ్లి మొబైల్ యాప్ లో ఇండ్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. అనంతరం ఈనెల 15 నుండి 30 వరకు ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన ప్రొఫార్మాలో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను పూర్తి వివరాలతో సేకరించడం జరుగుతుంది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రాష్ట్ర గణాంక శాఖ జెడి లాజరస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. తహసీల్దార్ రామకృష్ణ. ల్సీ ద్రోణార్జున. సీనియర్ అసిస్టెంట్ ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం కిసాన్ సేల్

## మండల అధ్యక్షుడు పల్లపు వెంకన్న



**తిప్పర్తి నవంబర్ 2 ప్రభాతవార్త** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ అధ్యక్షులు పల్లపు వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వర్షాలకు దాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసినవి గత నాలుగు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశానుసారంగా కొనుగోలు కేంద్రాలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని అన్నారు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీకిసాన్ సేల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి . జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి తో కలిసి నల్గొండ పర్యటనతో పాటు తిప్పర్తి మండలం లో కూడా పర్యటిస్తారని. రైతు సమస్యలు పరిష్కరించే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు

# వైభవంగా తులసి కళ్యాణం, కార్తీక దామోదర పూజ



**కట్టంగూర్, నవంబర్ 2, ప్రభాతవార్త ,**

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీ లక్ష్మీ ్మనారాయణ స్వామి దేవస్థానంలో తులసి కళ్యాణం, కార్తీక దామోదర పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ, రామడుగు అశ్విన్ శర్మ ఆధ్వర్యంలో తులసి కళ్యాణం, కార్తీక దామోదర పూజలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది కార్యక్రమంలో కొంపెల్లి లక్ష ్మయ్య మంగమ్మ దంపతులు, కడవేరు కృష్ణవేణి, గుడిపాటి పద్మ ఇల్లెందుల సంధ్యా, ఇల్లందుల మణెమ్మ, కొత్త శోభ, మీలా పావని, రెడ్డిపల్లి వెంకటమ్మ, సైదమ్మ, దోరెపల్లి పద్మ, సుంకర బోయిన యాదమ్మ, శోభ, గుండు రూప, పోగుల పూలమ్మ, రాపోలు లక్షి ్మ, చేగోని లక్షి ్మ, వెంకటమ్మ, రాజ్యలక్షి ్మ, శ్రీరామ సంధ్య, ఆలయ కమిటీ సభ్యులు రెడ్డిపల్లి మనోహర్ కోమటి భాస్కర్ వోరుగంటి రమేష్ ఉన్నారు.

# పిన్నపురెడ్డి ధర్మారెడ్డి మృతికి మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ నివాళులు

**కట్టంగూర్,నవంబర్ 2, ప్రభాతవార్త,**



మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన కలిమేర మాజీ సర్పంచ్ పిన్నపు రెడ్డి నర్సిరెడ్డి తండ్రి పిన్నపురెడ్డి ధర్మారెడ్డి దశ దినకర్మ కార్యక్రమానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ హాజరై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బీరెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ దాసరి సంజయ్, మాజీ సర్పంచ్ బోడ సరిత యాదగిరి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# స్థానికులకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త:** పరిశ్రమలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ పరిశ్రమను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ లతో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పరిశ్రమలోని యంత్రాలకు పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు కావడం శుభపరిణా మమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించబడితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఫాబెక్స్ వంటి సంస్థలు ముందుకు రావడం హర్షణీయమని, ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. పరిశ్రమ యాజమాన్యం స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పరిశ్రమ విజయవంతంగా అభివృద్ధి చెంది మరిన్ని ఉపాధి అవకాశాలు సృష్టించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందించి జ్ఞాపికను బహు కరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిర్వాహకులు బోడేపూడి అప్పారావు, చావ మాధవరావు, వేణుమాధవన్, రమణరాజు, సాయి, నిఖిల్, ఎమ్మెల్యే వేముల తనయుడు వేముల విపుల్, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కందిమల్ల శిశుపాల్ రెడ్డి, అంతటి నర్సింహా గౌడ్, మారగోని ఆంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, కాటం సత్తయ్య, చింతకింది వెంకటేష్, జినుకల లింగస్వామి పాల్గొన్నారు.

# సకల ఆత్మల స్మరణ పండుగ

**కట్టంగూర్, నవంబర్ 2, ప్రభాతవార్త ,**



ప్రపంచ క్రైస్తవులందరు మరణించినవారి ఆత్మలు పరలోకం చేరాలని వారి సమాధుల దగ్గర ప్రతి ఏడాది నవంబర్ 2 వ తారీకున సమావేశమై ప్రార్థనలు నిర్వహించడం సాంప్రదాయం. అందులో భాగంగా వివిధ ప్రాంతాలలో స్థిరపడిన చిన్నపురి గ్రామస్థులందరు వారి గ్రామానికి చేరుకుని వారి పూర్వీకుల సమాధుల వద్ద క్రొవ్వొతులు పూలమాలలు సమర్పించి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.విచారణ గురువులు ఫాదర్ కాల్వ లీనో ఆధ్వర్యంలో గ్రామస్తులంతా గత వారం రోజులుగా సమాధుల ఆవరణ శుభ్రపరచి పండుగకు సిద్ధం చేశారు. గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంక ప్రవీణ్, ప్రసాద్, ఆంథోనీ కామినేని అలెగ్జాండర్, శాంసన్, ప్రవీణ్, మరయ్య,రాయప్ప సుధాకర్, భాస్కర్, ప్రణయ్, శ్యామ్ విజయ్, బాలరాజు, సుధీర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజనని సేవారత్న పురస్కారం అందుకున్న బత్తుల మల్లేష్ గౌడ్

**చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త :**

సామాజిక రంగాల్లో స్వచ్ఛంద సేవలు అందిస్తున్నందుకు గానూ నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు బత్తుల మల్లేష్ గౌడ్ కు విశ్వజనని ఫౌండేషన్ సేవారత్న పురస్కారం 2025కు ఎంపిక చేశారు. ఈ పురస్కారాన్ని శనివారం విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, సినీనటుడు, మాజీ మంత్రి బాబుమోహన్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత, ఫౌండేషన్ చైర్మన్, బొగ్గారపు బ్రహ్మానందంల చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆర్థికంగా అండగా నిలవడం, యువతను ప్రోత్సహించడం వంటి ఎన్నో సేవలను గుర్తించి పురస్కారం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఈపురస్కారంతో నాబాధ్యత మరింత పెరిగిందన్నారు. పురస్కారంకు ఎంపిక చేసిన ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలపట్ల యువత ఆసక్తి చూపాలి

### బీజేపీ మండలాధ్యక్షుడు బాలాజీ

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:



యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. మండల వట్టిమల్ల గ్రామంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్ ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా మండలస్తాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. ప్రతి క్రీడాకారులు గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. ఈ పోటిల్లో 16 టీంలు పాల్గొనగా సుద్దాల రాయల్ టీం విజేతగా నిలువడంతో ఎస్సై ప్రశాంత్ రెడ్డి తో కలసి బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలందర్, గుండా శ్రీకాంత్, కదర్ల వికాస్, జెట్టి విజయ్, అభిషేక్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాలీబాల్ కిట్ అందజేత

చందుర్తి అక్టోబర్ 2 ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని యువకులకు ఇదే గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ మనోజ్ వాలీబాల్ కిట్ ను ఆదివారం అంద జేశారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

ధర్మపురి, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం పిచ్చికుక్క దాడి చేయగా ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. గ్రామంలోని ఓ వీధిలో నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తులపై పిచుక్క దాడి చేయగా ,గ్రామానికి చెందిన బీసగోని చంద్రయ్య, మొగిలిపాక చంద్రయ్య, బోండ్ల లక్ష్మణ్ లకు గాయాలయ్యాయి. సదరు బాధితులను చికిత్స కోసం ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసు కువెళ్లారు. అక్కడినుండి బీసగోని చంద్రయ్యను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా దాడి చేసిన పిచ్చి కుక్కను గ్రామస్తులు కొందరు ఆవేశంతో చంపివేశారు. గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

రుద్రంగి ప్రభాతవార్త:




రుద్రంగి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను స్థానిక ఇందిరాచౌక్ వద్ద దహనం చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి అపరేషన్ సిందూర్ పై దేశ సైనికులపై పోలీస్ వ్యవస్థపై ఇష్టానుసారంగా మాట్లాడడం ఆయన విజ్ఞతాకే వదిలేస్తున్నామని అన్నారు.ముఖ్యమంత్రి అనే స్థాయి మరిచి రేవంత్ రెడ్డి దేశ సైనికుల గురించి నోటికి వచ్చినట్టు మాట్లాడడం మూర్కత్వమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే భారతదేశ వ్యతిరేక పార్టీ అని రేవంత్ రెడ్డి మాటల్లో స్పష్టం అయిందని అన్నారు.బిజెపి పార్టీపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.ముఖ్యమంత్రి అని మర్చిపోయి బిజెపి పార్టీపై దేశంపై రేవంత్ రెడ్డి దుర్బసలు ఆడుతున్నారని ఇకముందు బిజెపి పార్టీని దేశాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో,బిజెపి పార్టీఉపాధ్యక్షులు గండి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి,అక్కినేపల్లి నర్సింగరావు,గెంటే మల్లయ్య,నెవురి కిషన్,పండుగ గంగాధర్, రాచకొండ గంగ నరసయ్య,మోతే నితిన్,పల్లి మనోజ్,మర్రిపల్లి దశరథం,శెట్టిపల్లి జనార్ధన్, బాసని దయానందం,లౌడ్య శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో మరోసారి దొంగతనం

### వంద రోజుల్లో రెండోసారి ఘటన

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పైన ఉన్న పాన్ షాపులో శనివారం అర్ధరాత్రి దొంగతనం చోటుచేసుకుంది. గుర్తు తెలియని దుండగులు షాపును తాళాలు పగలగొట్టి లోపల ఉన్న వస్తువులను అపహరించారు. ఈ ఘటనతో వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు. షాపు యజమాని తెలిపిన వివరాల ప్రకారం మూడు నెలల క్రితం కూడా ఇదే షాపులో దొంగతనం జరిగి సుమారు రూ.30వేల వరకు నష్టం వాటిల్లిందని, ఇప్పుడు మళ్లీ గుర్తుతెలియ దుండగులు టార్గెట్ చేసి దొంగతనానికి పాల్పడ్డారన్నారు. ఈ చోరీలో సుమారు రూ. 20 వేల విలువ గల వస్తువులు దొంగతనానికి గురైనట్లు యజమాని తెలిపారు. దొంగతనానికి గురైనట్లువరుసగా దొంగతనాలు జరగడం స్థానిక వ్యాపార వర్గాల్లో భయాందోళన కలిగించింది.మండల కేంద్రంలో సీసీ కెమెరాలు నిరుపయోగంగా ఉండటం వల్ల దొంగలను గుర్తించడం కష్టంగా మారింది. పోలీసు అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని స్థానికులు అధికారుల ను కోరుతున్నారు.

## ద్వాదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

భానువాసరే కార్తీక మాసం శుక్ల పక్షం ద్వాదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన ఆదివారం రోజు. సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు



ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్,భారతాల రాజ సాగర్, వడ్ల గట్ట గోపి, స్వాతి, చెన్నూరి శ్రీధర్ సరోజన, జోగ రమేష్ లత, ప్రవీణ్,తోట ప్రసాద్, గంగాధర్, అర్చకులు శ్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

### కొలనూరు గ్రామస్తుల నిరసన

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త;



జిల్లా కేంద్రానికి అతి దగ్గరగా ఉన్న కొలనూరు చిన్న బోనాల లింకు రోడ్డు నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోలనూరు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. వర్షం పడ్డ ప్రతిసారి రోడ్డంతా బురదతో గుంతల మయంగా మారింది. ఈ రోడ్డు వెంట కోనరావుపేట మండల ప్రజలు నిత్యం ఎంతోమంది జిల్లా కేంద్రానికి ప్రయాణాలు సాగిస్తుంటారు. పాలకులు, అధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి తారు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. తారు రోడ్డు నిర్మాణంతో రవాణా వ్యవస్థ మెరుగుపడి, జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రయాణికులకు దూర భారం తగ్గుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి వెంటనే తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ జలగం అరవింద్ రావు, బొడ్డు స్వామి మెరుగు ప్రశాంత్, మెరుగు శ్రీనివాస్, పండిత్, కరుణాకర్ లు ఉన్నారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి

### సామాజికవేత్త సింగం ప్రసాద్

కొనరావుపేట ప్రభాతవార్త



యువత అన్ని రంగాల్లో ముందుండాలని సామాజికవేత్త సింగం ప్రసాద్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. యువత మాదకద్రవ్యాలు మరియు మద్యం వంటి చెడు అలవాట్లకు బానిసలవుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనంచేసుకుంటున్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే యువత సక్రమ దిశలో ముందుకు సాగాలి. విద్య, వ్యాపారం, క్రీడల వంటి రంగాల్లో దృష్టి పెట్టి, స్పష్టమైన లక్ష్యాలతో కృషి చేస్తే మాత్రమే విజయాన్ని సాధించగలరు ప్రతి యువకుడు మంచి ఆలోచనలతో, ప్రణాళికాబద్ధంగా జీవనం కొన సాగించి కుటుంబం, గ్రామం, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్‌టిఐ చట్టం అమలులో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులు
- అసంపూర్తి సమాచారంతో సర్దుబాటు అధికారులు నిరక్ష్యం
- యుఎఫ్ఆర్‌టిఐ కాంప్లెయిన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కన్వీనర్ ఎస్.వెంకటేశ్వర్లు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) అమలు పట్ల నిరక్ష్యం చేస్తూ సమాచార హక్కు చట్టాన్ని తుంగలో తొక్కేందుకై పరోక్షంగా వ్యవహరిస్తున్నారని, చట్టం అమలులో నిరక్ష్యం వహిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కఠినంగా వ్యవహ రించాలని యునెటెడ్ ఫోరం ఫర్ ఆర్‌టిఐ క్యాంపెయిన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కన్వీనర్ ఎస్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాలనలో పాదర్శకతను పెంపొందించి, పరిపాలనా వ్యవహారాల్లో గోప్యతను నివారించి, ప్రభుత్వ పాలనా విధానాలను ప్రజల ముందు ఉంచేందుకు పౌరులకు కల్పించిన అద్భుత అవకాశమే సమాచార హక్కు అని అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు అధికారుల పనితీరులో పారదర్శకత పాటించేందుకు తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం ప్రభుత్వ అధికారుల తీరుతో అభాసు పాలవుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయని, అధికారులు సమాచారం ఇచ్చేందుకు నిర్దేశించిన సమయం ఉన్నప్పటికి అది అమలుకు నోచుకోవడం లేదన్నారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన మొదట్లో ఎన్నో అవినీతి అక్రమాలు వెలుగు చూసి సామాన్యుడికి అదో బ్రహ్మాస్త్రంలా మారి అక్రమాలకు పాల్పడిన అధికారుల్లో గుబులు పుట్టించిందని, మొదట్లో చట్టం అమలులో సైతం అధికారులు పారదర్శకంగా వ్యవహరించేవారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఏదైనా సమాచారం కోసం దరఖాస్తుదారుడు దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు సమాచారం ఇచ్చేందుకు నిరాసక్తత చూపిస్తున్నారని, సమాచారం ఇచ్చేందుకు సరిపడా సిబ్బంది లేరని కాలయాపన చేస్తున్నారని, లేదంటే సమాచారం మా వద్ద లభ్యం కావడం లేదంటూ సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటూ అధికారులు ఒక వేల తప్పని పరిస్థితుల్లో ఇవ్వాల్సి వచ్చినా పూర్తి సమాచారం ఇవ్వకుండా అసంపూర్తిగా సమాచారం ఇస్తూ తప్పించుకుంటున్నారన్నారు. అధికారులు పాలకుల పనితీరులో పారదర్శకత లోపించి అక్రమాలకు పాల్పడుతుండటంతో సమాచార హక్కు చట్టం నిర్వీర్యం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. సామాన్య పౌరులు ఏదైనా కార్యాలయంలో సమాచారం అడిగితే సమాచార హక్కు చట్టం ప్రకారం 30 రోజుల్లో ఇవ్వాల్సి ఉండగా సుమారు 5060 రోజులు గడుస్తున్న సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. అధికారులు నిరక్ష ్యం వీడకపోతే సమాచార హక్కు చట్టం అమలు కోసం రాష్ట్రంలో ఉద్యమం చేయక తప్పదని, దీనిపై నిరంతర పోరాటం సాగిస్తామని, యునెటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణతో పాటు పలువురు మేధావులు, విద్యావంతులు, ప్రజాస్వామ్య వాదులు కోరుతున్నారని, ప్రజలు, పౌరులు అందరూ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నం.. అడ్డుకున్న ఎస్సై రమేష్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది వెంటనే వచ్చి సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు అనంతరం ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ జుబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఆపరేషన్ సింధూరపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహ్నన చేస్తుండగా పోత్కపల్లి ఎస్సై రమేష్ తోపాటు పోలీసులు అడ్డుకున్నారని అన్నారు అదేవిధంగా జుబ్లీహిల్స్ ఎలక్షన్లో కాంగ్రెస్ ఓడిపోతుందని భయంతో ఏం చేయాలో అర్థం కాక ఓట్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి భయంతో ఆపరేషన్ సింధుర్ గురించి అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు ఖండించారు అలాగే అకాల వర్షం వల్ల రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఒక ఎమ్మెల్యే కూడా తన నియోజకవర్గాలలో రైతులకు భరోసా కల్పించకుండా ప్రచారంలో తిరుగుతున్నారు గత ఎలక్షన్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మళ్లీ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని అన్నారు మీకు ప్రజల పైన రైతుల పైన చిత్త శుద్ధి ఉంటే ఈ అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు



ఒక ఎకరాకు 35 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని అలాగే కూరగాయలు పండిస్తున్న రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని అలాగే వర్షానికి తడిసి నల్లబడ్డ వడ్లను ఏలాంటి మ్యాచర్ లేకుండా కొనుగోలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొలనూర్ మాజీ ఎంపిటిసి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ జిల్లా నాయకులు తీర్థాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, మెడుదుల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, మండల కార్యదర్శి కొత్తం శ్రీనివాస్ రెడ్డి, శాతల్ల కుమార్ , మెరుగు కృష్ణ,బూత్ అధ్యక్షులు కోక్కుల శ్రీకాంత్,క్యాతిత మల్లేష్, బేరం తిరుపతి, చీదురు సాగర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు

# వైభవంగా గోదావరి నదికి హారతి

ధర్మపురి ప్రభాతవార్త





కార్తీక మాసం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.సాయంత్రం వేళలో దేవస్థానం నుండి అర్చకులు ,అధికారులు, పాలకమండలి సభ్యులు,శారద మండలి సభ్యులు మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు వెళ్లారు.అనంతరం గోదావరి తీరాన అర్చకులు గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి గోదావరి నదిలో దీపాలను వదిలారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# 108 అంబులెన్స్ లో పురుడు పోసిన సిబ్బంది

మంథని ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన గోవిందుల మోనిక (28) ఆదివారం పురిటి నొప్పులు ప్రారంభం రావడంతో కుటుంబ సభ్యులు 108 కి సమాచారం అందించారు. హుటాహుటిన అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకోగానే మహిళకు పురిటి నొప్పులు తీవ్రతరం కావడంతో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి వారి గృహంలోని డెలివరీ నిర్వహించడం జరిగినది.మహిళ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది ప్రాథమిక చికిత్స అనంతరం తల్లి,బిడ్డలను తదుపరి చికిత్స నిమిత్తం పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలట్ మామిడి సంపత్ లకు మాతా శిశు ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బిట్టుపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మంథని రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని మండలం బిట్టుపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యూత్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, ఉప అధ్యక్షుడు ధర్గుల సతీష్, ప్రధాన కార్యదర్శి గా చేరుకుతోట భగత్ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈసందర్భంగా సాదుల శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయడానికి యూత్ కాంగ్రెస్ ఉత్సాహంగా పనిచేయాలని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటివరకు తొమ్మిది గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలను నియమించడం జరిగిందని త్వరలో అన్ని గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ డివిజన్ అధ్యక్షుడు కెక్కర్లా సందీప్, గ్రామశాఖ అధ్యకుడు పోగుల మహేందర్, ఉపఅధ్యకుడు గువ్వల రాజమల్లు చిలివేరి మల్లయ్య, తోట మల్లయ్య, తోట్ల రవీందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు అంబేద్కర్ కీర్తిని స్మరించుకోవాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ప్రతి భారత పౌరుడు అంబేద్కర్ కీర్తిని స్మరించుకోవాలని బ్యాక్ వర్డ్ అండ్ మైనారిటీస్ కమ్యూనిటీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రేవెల్లి రవీందర్ అన్నారు. గొల్లపల్లి లో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ఆద్వర్యం లో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణలో భాగంగా ముఖ్యఅతిథిగా రవీందర్ విచ్చేశారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరు చదివేలా ప్రోత్సహించాలని చదివి అర్థం చేసుకొని పాటించాలని సూచించారు. రాజ్యాంగ పీఠిక భారత రాజ్యాంగానికి ఆత్మ వంటిదని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమలో కొండ్ర తిరుపతి అధ్యాపకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంపెల్లి హను మండ్లు,కచ్చు కొమురయ్య, అడ్వకెట్ చిర్ర దిలీప్,మారం రాజ శేఖర్, తాజా మాజీ ఉపసర్పంచ్ శాలి వాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు



చెవుల మద్ది సంతోష్, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, పర్లపెల్లి నరేందర్, చెవులమద్ది గంగాధర్, జంగిలి ఎల్లయ్య, జెరిపోతుల నరేష్, ఎరవేణి కన్ను,భోజనపు శ్రీనివాస్, రాజలింగు, గంగయ్య, దావుల రాకేష్,సరసాని అనిల్ రెడ్డి,గంగాధర మధుసూదన్, అంజి, శ్రీనివాస్, కొండయ్య,రాజలింగు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# స్టేషన్ ప్రహరీ గోడ, షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ, షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే సంయుక్తంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ..గణపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో సుమారు 2 ఎకరాల స్థలం ఉంది. ఇందులో పోలీసు సిబ్బందికి కొత్త క్వార్టర్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీస్ విభాగానికి అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. పోలీసు సిబ్బందికి మౌలిక వసతులు మెరుగుపడటంతో సేవల సామర్థ్యం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు, ఎస్సై అశోక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కూచిపూడి నాట్య ప్రదర్శన

మహాదేవపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో పంచరత్నాల పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో హైదరాబాద్ కు చెందిన సులోచన కళాక్షేత్రం 14 మందితో కూడిన కూచిపూడి బృందంతో నాట్య ప్రదర్శన భక్తులని ఆకట్టుకుంది. ఈనాట్య ప్రదర్శనలో కాళేశ్వరం గ్రామానికి చెందిన మాదుగుల సమన్విత శర్మ నాట్యం పలువురిని ఆకట్టుకుంది. మాదుగుల శ్రీకాంత్ శర్మ, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## కాపురం చెరువు మత్తడి కి మరమ్మత్తులు

### ఏఎమ్ఆర్ ఆధ్వర్యంలో పనులు

మల్హర్ రావు, నవంబర్ 2, ప్రభాతవార్త




మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని మినీ రిజర్వాయర్ గా పిలవబడే కాపురం చెరువు మత్తడి మరమ్మతు పనులను ఆదివారం ప్రారంభించడం జరిగింది. స్థానిక రైతులు చేసిన అభ్యర్థన మేరకు ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో మరమ్మత్తు పనులు చేపట్టారు. గత కొద్ది రోజుల క్రితం ఆయకట్టు రైతులు ఇందారపు సమ్మయ్య, రాపాక రాజు, ఇందరపు సారయ్య, ఇందరపు గట్టయ్యలు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి మత్తడి మరమ్మతులు చేయాలని వినతి పత్రం సమర్పించారు. రైతుల అభ్యర్థన మేరకు వైస్ ప్రెసిడెంట్ కేఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో మత్తడికి మరమత్తు పనులు చేపట్టారు. దీంతో ఆయకట్టు రైతులు ఏఎమ్మార్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన తాడిచెర్ల సొసైటీ చైర్మన్

మల్హర్ రావు, నవంబర్ 02, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన మంథని మార్కెట్



కమిటీ డైరెక్టర్ లింగంపల్లి నర్సింగరావు లత దంపతుల కుమారుడు వినయ్ రావు సమత ల రిసెప్షన్ వేడుకలకు తాడిచర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అడువాలపల్లి మాజీ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంజనీరింగ్ కళాశాలలు బంద్

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 2, ప్రభాత వార్త:** ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలలో బంద్ కు పిలుపునిచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం ఫీజుల రియంబర్స్మెంట్ రూపంలో 900 కోట్లు విడుదల చేయాలని ఇంజనీరింగ్ కళాశాలల సమైక్య తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అల్టిమేట్ విధించింది. ఫీజుల విడుదలలో ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడంతో పలు దెబ్బలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పందిస్తూ ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు తీసుకొని సరైన సౌకర్యాలు కల్పించని కళాశాలలో విజిలెన్స్ తనిఖీలు చేయాలని ఆదేశించడంతో కళాశాల సమైక్య సంఘం తీవ్రంగా పథకం ఇస్తూ సీఎం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ యథావిధిగా నవంబర్ 3 నుంచి తలపెట్టిన కళాశాల బంద్ కార్యక్రమం కొనసాగుతుందని సమాఖ్య చైర్మన్ రమేష్ బాబు వెల్లడించారు.

## అనారోగ్య భాధితునికి నాయిని శ్రీనివాస్ పరామర్శ

కాటారం, నవంబర్ 2, ప్రభాతవార్త



కాటారం మండ కేంద్రానికి చెందిన కొండగొర్ల మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆదివారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ హన్మకొండ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించి త్వరితగతిన కోలుకునేలా చూడాలని ఆసుపత్రి యాజ మాన్యంను కోరారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, పాల్గొన్నారు.

## శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ

### యువత అన్ని రంగాల్లో రాణించాలి

### ఘనపూర్ సిఐ కరుణాకర్

రేగొండ నవంబర్ 02 ప్రభాతవార్త :



శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గణపురం సిఐ కరుణాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ఈ ఆడియోను ఆవిష్కరించారు. తిరుమలగిరి గ్రామస్తుడైన వడాల శ్రీనివాస్ రెడ్డి ఈ భక్తి గీతాలను రచించి, స్వయంగా ఆలపించారు. వడాల బ్రదర్స్ ఆధ్వర్యంలో మొత్తం రెండు భక్తి గీతాలను స్వామివారికి సమర్పించారు. బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ యువకులు ఏదో ఒక కలను కలిగి ఉండాలని, యువత అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. భక్తి గీతాలను ఆలపించిన వడాల శ్రీనివాస్ రెడ్డికి మంచి భవిష్యత్తు ఉందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కె. రాజేష్, బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, యాత్ర మాజీ చైర్మన్లు కట్ల మధుసూదన్ రెడ్డి, రొంటాల వెంకటస్వామి, తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ సుంకరి మనోహర్, ఆలయ అర్చకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ లక్కం రాములు, రొంటాల రఘుపతి, సుంకరి శ్రీధర్, సిరంగి కిరణ్, గంగాధరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా జంగేడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 1990 91 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు రిటైర్డ్ హెచ్ ఎండి అక్బర్ సార్, పి జి హెచ్ ఎం. బషీద్, రిటైర్డ్ టీచర్ కుసుమ కోటేశ్వరరావు, సిహెచ్ ప్రభుదాస్, మడికొండ ఆగయ్య టీచర్లు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. మొదటగా మరణించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ. ప్రతి మనిషికి చదివనేది ఎంతో ముఖ్యమని దీనివలన జ్ఞానం మనిషి ఎదుగుదల ఉన్న స్థానాలని అధిగమించడం జరుగుతుందని అన్నారు. ఎంత పేదవారైనా చదువు వలన ఉన్నత స్థానానికి ఎదగవచ్చని అన్నారు. ముఖ్యంగా ప్రతి వ్యక్తి తన తల్లిదండ్రులను గౌరవిస్తూ భక్తిశ్రద్ధలతో వారిని పోషించాలని వారి పట్ల దురుసుగాను అమర్యాద గా ఉండవద్దని అన్నారు. 1990 91 లో అధికారులు, టీచర్లు విద్యార్థుల కృషితో మరియు అప్పటి సర్పంచ్ కాశీమల్లి కృషి ఎంతో ఉండడం వలన జంగేడుకు టెన్త్ పరీక్షల సెంటర్ వచ్చిందని మరియు ఆ సంవత్సరం . 99 శాతం ఉత్తీర్ణత సాధించిందని పరీక్ష సెంటర్ కు కృషి చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు వారి వారి అనుభవాలను ఉపాధ్యాయులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుసుమ చంద్రశేఖర్, ఒడెలు, శ్రీనివాస్, రాఘవేంద్ర భాస్కర్, రాజయ్య, రామయ్య ,అమిత్ ,శంబయ తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళు కార్తీక దీపోత్సవానికి ఆలయ నిర్వాహకులకు ఆహ్వానం

భూపాలపల్లి (గణపురం), నవంబర్ 02, ప్రభాతవార్త



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 5 న బుధవారం సాయంత్రం కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి కోటగుళ్ళు ఆలయ నిర్వహకులు పరకాల లలిత లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి రాజేశ్వర్ప్రసాద్ దంపతులను కోట గుళ్ళు గోశాల నిర్వాహకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులను కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఆహ్వానించింది. గత 13 సంవత్సరాలుగా ఆలయంలో నిర్వహించే దీపోత్సవానికి డాక్టర్ దంపతులు తమ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. 21 వేల దీపాలతో నిర్వహించే దీపోత్సవానికి హాజరుకావాలని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆహ్వానించింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు.

# చక్కర కర్మాగారాల మూసివేత ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుంది

◆ నేలకొరిగిన వరి పంట పరిశీలన

◆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో నడుస్తున్న చక్కర కర్మాగారాలను మూసివేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కతుందని,చక్కర కర్మాగారాలు ఉంటే రైతులకు ఇబ్బందులు ఉండేవి కాదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు.మండలంలోని వేంపేట,మల్లాపూర్ మండలం లోని చిట్టాపూర్ గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నేలకొరిగిన వరి,చెరుకు పంటను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదివారం పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో ఈప్రాంతంలోని ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చక్కెర కర్మాగారం ఏర్పాటు చేయడం జరిగిందని,టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నడుస్తున్న చక్కెర కర్మాగారం మూసివేసిందని పేర్కొన్నారు. దానివల్ల ఈరోజు రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో వరి పంటనే పండిస్తున్నారని,చక్కెర కర్మాగారం మూసి వేయకుండా ఉంటే ఈరోజు రైతులకు అకాల తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం వాటిల్లేది కాదని తెలిపారు.పంట మార్పిడి ద్వారా చెరుకు నాటి రైతులు అత్యధిక లాభం పొందే వారని, స్థానిక ఎమ్మెల్యే,ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చుతారని వారు అధికారంలో ఉన్న సమయంలో రైతులను దుర్భాషలాడారని అన్నారు.అలాగే రైతులపై కేసులు పెట్టించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదని జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని,తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అన్నారు.ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం,సేవాదళ్ అధ్యక్షులు నాయని సురేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,యతి రాజం, నరసయ్య కాంగ్రెస్ నాయకులు అంతడపుల నరసయ్య,కొత్తపెల్లి రాజారెడ్డి,యిట్టేడి శంకర్,డబ్బ రాజేష్,చిట్టిబాబు,షేక్ మహ్మద్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన శ్రీచైతన్య స్కాలర్ షిప్ టెస్ట్

12వేల మంది విద్యార్థులు హాజరు

శ్రీచైతన్య అధినేత రమేష్ రెడ్డి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త :




కరీంనగర్ పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీచైతన్య ఇంటర్మిడియేట్ విద్యాసంస్థల ఐఐటి,నీట్ ఆకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి,ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మెన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు.ఈ స్కాలర్ షిప్ టాలెంట్ టెస్ట్ లో రికార్డుసంఖ్యలో 12519 విద్యార్థులు నమోదు చేసుకుని, హాజరైనట్లు తెలిపారు. శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన పది కళాశాలలో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షపై అత్యంత ఆసిక్తిని కనబర్చి ఉత్సాహంగా అత్యధిక సంఖ్యలో వ్రాసిన విద్యార్థులను అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఊహించని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో 12వేల పైచిలుకు మంది విద్యార్థులు ప్రతిభా పరీక్ష హాజరుకావడం ఉత్తర తెలంగాణాలో ప్రతిభా పరీక్ష పట్ల విద్యార్థులకు గల ఆసక్తికి నిదర్శనమన్నారు. విద్యార్థులను ప్రోత్సాహించిన తల్లిదండ్రులకు, పాఠశాల కరస్పాండెంట్లకు, అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిభ, ఆర్థిక స్థోమత లేని విద్యార్థులకు ఉచిత, రాయితీలతో కూడిన నాణ్యమైన విద్యను ఐఐటిజెఈఈ మెయిన్స్, నీట్ ఎంసెట్ శిక్షణతో కూడిన ఇంటర్మీడియట్ విద్యను కార్పోరేట్ స్థాయిలో అందించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ మార్కుల ఆధారంగా వంద శాతం ఉచిత విద్యను అందించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి లాప్ టాప్, 2 నుండి 10 వరకు బహుమతులకు టాబ్స్, రివార్డులు అందజేస్తామన్నారు. ఈ పరీక్షలో హాజరైన విద్యార్థులందరకీ కూపన్లను అందజేసి, లక్కీ డ్రా లో వెలుబడిన మొదటి మూడు కూపన్ లకు ప్రోత్సాహక బహుమతులను స్మార్ట్ టీవీ, సైకిల్,సెల్ ఫోన్ లను అందించారు.అందులో మొదటి బహుమతి జి. వర్షిణి(జిల్లా పరిషత్ హై స్కూల్ ధర్మారం), రెండవ బహుమతి పి శ్రీనిధి (టిఎస్ మాడల్ స్కూల్, హుస్నాబాద్), మూడవ బహుమతి మహియా మహ్మద్ (కాకతీయ హైస్కూల్ కరీంనగర్), గెలుచుకోగా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ ప్రతిభ పరీక్ష ఫలితాలను విద్యార్థులకు 3 నుండి 4 రోజులలో ప్రకటించి ,తెలియజేస్తామని తెలిపారు.డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్స్, ఎజియమ్,అధ్యాపక, అధ్యాపకేతర బృందం,తదితరులు పాల్గొన్నారు.

# తుఫానుతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి

వీణవంక, ప్రభాత వార్త:



తుఫాను తో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వీణవంక మండలంలో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతినగా ఆదివారం వీణవంక మండలంలోని గంగారం, ఎలబాక గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరిశీలించి, వ్యవసాయ అధికారులకు పలు సూచనలు చేశారు. అంతేకాకుండా మండలంలో దెబ్బతిన్న పంటలను తక్షణమే సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని కిష్టంపేట, గంగారం గ్రామాల్లో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచులు గంగాడి తిరుపతి రెడ్డి, పుల్లూరి కుమార్, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్, నాయకులు జైపాల్ రెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్ రెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ఇలా... ప్రయాణం సాగేదెలా...

◆చెడిపోయిన రోడ్లతో నరకయాతన పడుతున్న వాహనదారులు

భీమారం, ప్రభాతవార్త :





భీమారం మండల కేంద్రం నుండి కాచారం, వెంకట్రావుపేట వెళ్లే బైపాస్ రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లు పూర్తిస్థాయిలో దెబ్బతినగా వాహనదారులు నరకయాతన అను భవిస్తున్నారు. ఈ గుంతల రోడ్లతో ప్రయాణికులు ఇబ్బందులకు గురికా వడమే కాక ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ గుంతలతో చాలా మంది వాహనాదారులు అదుపు తప్పడంతో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల భద్రత దృష్ట్యా, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, ఈ రెండు కీలకమైన రోడ్లపై మరమ్మత్తులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రాజన్న ఆలయంలో వైభవోపేతంగా కార్తీక దీపోత్సవం ప్రారంభం

వేములవాడ, ప్రభాతవార్త:


కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర



స్వామి దేవస్థానంలో సామూహిక కార్తీక దీపోత్సవం వైభవోపేతంగా ప్రారంభమయ్యింది. ఆదివారం సాయంత్రం 12వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి, సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. భీమేశ్వర స్వామి దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటలకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగుల చేతుల మీదుగా వాయనం, పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, స్వామివారి ఫోటోను అందజేశారు.

# మల్యాలలో తీవ్రమైన కోతుల బెడద

చందుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రమై గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలోని కోతుల, కుక్కల బెడదనుంచి విముక్తి కల్పిం చాలని అధికారుల ఎన్నిసార్లు మొర పెట్టుకున్న పట్టించుకోక పోవడంతో గ్రామస్థులేకోతులు పట్టించేందుకు గ్రామంలోని దాతల నుంచి డబ్బులు స్వీకరిస్తున్నారు. కోతికి 600 చొప్పున తీసుకొని పట్టుక వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో దాదాపు 300 కోతులు ఉన్నట్లు భావిస్తున్నారు. సుమారు రూ 2.50 లక్షలు వసూలు చేసేందుకు కుల సంఘాలు ద్వారా విరాళాలను సేకరించేందుకు సిద్ధ మవుతున్నారు ఇప్పటికే రూపాయలు 30 వేల వరకు వసూలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు.